జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 27, జనవరి 2025 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం



గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉండవల్లిలోని తన నివాసంలో జాతీయ జెండా ఎగురవేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

హన్నన్నా..

# ఎన్టీఆర్ చేసిన పాపమేమి?

- భారతరత్న అవార్డుకు ఎన్టీఆర్ అనర్హులా?
- ఇప్పటివరకూ ప్రకటించిన వారికంటే ఎన్టీఆర్ అనామకులా?
- ఎన్టీఆర్ తెలియని మొఖాలు ఎంపిక కమిటీలో ఉన్నాయా?
- ఆంధ్రా-తెలంగాణను కేంద్రం అవమానించిందా?
- తెలంగాణపై వివక్ష సమంజసమేనా?
- కాంగ్రెస్ ఉంది కాబట్టే అవార్డులివ్వలేదా?
- తెలుగు వెలుగులకు గుర్తింపు ఇదేనా?
- అవార్డులలో రాజకీయ వాసనలపై విమర్శలు

కామెంట్





(మార్తి సుబ్రహ్మణ్యం)

పద్మ అవార్డులు సిఫార్సు చేసే కమిటీలోని పెద్దలకు చరిత్ర తెలియదా? లేక చరిత్ర తెలియని వారిని కమిటీలో నియమించారా? వ్యక్తుల ఎంపికకు కమిటీలో కూర్చున్న మహానుభావులు ఎంచుకున్న ప్రాతిపదిక ఏమిటి? అవార్డుల ఎంపిక రాజకీయం కోణంలో జరిగిందా? లేక ఫలానా వారికి ఇస్తే భవిష్యత్తులో తమకు అక్కరకు వస్తారన్న ప్రతిఫలాపేక్షతో జరిగిందా? దేశ రాజకీయాలను మలుపు తిప్పి, మదరాసీగా తెలిసిన ఆంధ్రప్రదేశ్ ప్రజలను, దేశానికి తెలుగువారిగా పరిచయం చేసిన దివంగత మహానేత నందమూరి తారకరామారావు ఎవరో.. కమిటీలో తిష్ఠవేసిన మహానుభావులకు తెలియదా? అవార్డులకు తెలంగాణ ప్రముఖులు అనర్హులా? కవులు, కళాకారులు, రచయిత, మేధావులు తెలంగాణలో చచ్చిపోయారనుకున్నారా? మీరు ఏ కళ్లజోడుతో ఎంపిక నిర్వహించారు?.. ఇదీ ఇప్పుడు పద్మ అవార్డుల ప్రకటన తర్వాత తెలుగువారిలో కట్టలు తెగిన ఆగ్రహం.

కేంద్రం ప్రకటించిన 'పద్మా'లు, సగటు తెలుగువారిని పెద్దగా మెప్పించలేదన్నది సర్వత్రా వినిపిస్తున్న ఆవేదన. ప్రధానంగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తెలుగును వెలిగించిన ఎన్టీఆర్ ఇప్పటిదాకా భారతరత్నకు నోచుకోకపోవడం విచారకరం. దాన్నిబట్టి అవార్డుల ఎంపికలో కూర్చున్న వారి స్థాయి, మేధస్సు, తెలివితేటలేమిటో సులభంగానే అర్థమవుతుంది.

అసలు ఎన్టీఆర్ గురించి తెలియని మొహాలు కమిటీలో ఉంటే.. అవార్డుల ప్రకటన ఇంతకంటే భిన్నంగా ఎలా ఉంటుందన్న విమర్శలు, సామాజిక మాధ్యమాల వేదికగా వెల్లువెత్తడంలో తప్పులేదు. ఆ విమర్శలకు కేంద్రం అర్హురాలే. ప్రకటనలో కొందరి ఎంపిక పరిశీలిస్తే.. ఇప్పటివరకూ తమకు చేసిన ఉపకారానికి ప్రతిఫలంగానో, భవిష్యత్తులో అక్కరకు వస్తారన్న ముందుచూపుతోనే వారిని ఎంపిక చేసినట్లుందన్న అనుమానాలను కొట్టివేయలేం.

ప్రధానంగా మరణించిన ఆ మహనీయులను గుర్తు పెట్టుకోవాలన్న సోయి, అటు పాలకులకూ లేకపోవడం విచారకరం. లేకపోతే వారిని 'భారతరత్నా'లను చేసినందు వల్ల, తమకు వచ్చే ఓట్లు-రాజకీయంగా వచ్చే లాభమూ లేదన్న రాజకీయ కోణమూ, ఒక కారణం కావచ్చున్నది మేధావుల ఉవాచ. తెలుగువారి ఖ్యాతిని విస్తరింపచేసిన ఎన్టీఆర్ కాకుండా, భారతరత్నకు మరెవరు అర్హులో తెలివికల ఎంపిక కమిటీనే సెలవివ్వాలి!


అఖిలభారత అన్నగా జగద్విఖ్యాతిగాంచిన నందమూరి తారకరామారావుకు, అవార్డుల కమిటీ ప్రతిసారీ అన్యాయం చేస్తోంది. ఈసారి కూడా దానిని కొనసాగించిందంతే! నిజానికి అన్నగారికి భారతరత్న అవార్డు ఎప్పుడో రావలసింది. ఆ మేరకు సీఎంగా ఉన్న టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, చాలాసార్లు కేంద్రాన్ని కోరినా ఫలితం శూన్యం. టీడీపీ కేంద్రాన్ని శాసించిన రోజుల్లో కూడా, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడికి అవార్డు దక్కకపోవడం అన్యాయమే కాదు. అన్యాయంన్నర!


మరి లోపం ఎక్కడ? ఎవరిది? ఎన్టీఆర్‌కు భారతరత్న ఇస్తే ఎవరికి లాభం? ఎవరికి నష్టం? ఆ అవార్డు ఎవరు అందుకుంటారన్న చచ్చు పుచ్చు ఇచ్చకాలను పక్కనబెడితే.. తెలుగువారి కీర్తిని దిగ్దిగంతాలకు చాటిన ఎన్టీఆర్ అనే ఒక చరిత్రకారుడికి, ఆ అవార్డు ఇవ్వకపోవడమంటే, తెలుగు వారిని ఉత్తరాది రాజకీయులు అవమానించినట్లే లెక్క! టీడీపీ బలంపై ఆధారపడి మనుగడ సాగిస్తున్న ఎన్డీఏ సర్కారు.. అదే టీడీపీని పుట్టించిన అఖిల భారత అన్నకు, భారతరత్న అవార్డు ఇచ్చేందుకు చేతులురాకపోవడం బట్టి.. తెలుగుజాతి ఇంకా చేవచచ్చి, చైతన్యరహితంగా ఉన్నట్లు కనిపిస్తోందన్నది సగటు తెలుగువాడి భావన.

ఇక ఏపీకి అవార్డులిచ్చిన కేంద్రం, తెలంగాణపై సీతకన్నేసిందన్న తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విమర్శలు మిగతా.. 2లో











## మేఘా కృష్ణారెడ్డి మరో హర్షత్ మెహతా

- రవిప్రకాష్ ట్వీట్

(వెంకటాచారి, ఢిల్లీ)





టీవీ9 మాజీ సీఈవో, ఆర్టీవీ న్యూస్ నెట్ వర్క్ చీఫ్ రవిప్రకాష్ మేఘా కృష్ణారెడ్డిపై రోజుకో బాంబు వేస్తున్నారు.. తాజాగా, ఆయన మేఘా కృష్ణారెడ్డిని హర్షద్ మెహతా 2.0 గా పోల్చి చేసిన వైరల్ అవుతోంది. అతి చిన్న టర్నోవర్ తో లక్షల కోట్ల కాంట్రాక్టులను.. నకిలీ బ్యాంకు గ్యారంటీలు పెట్టి పొంది చేస్తున్న అరాచక వ్యాపారంతో దేశ ఆర్థిక వ్యవస్థకు తీవ్ర నష్టం జరుగుతోందన్నారు.

నకిలీ బ్యాంకు గ్యారంటీల విషయంలో రవిప్రకాష్ చాలా కాలంగా పోరాడుతున్నారు. ఆర్బీఐకి కూడా ఫిర్యాదులు చేస్తున్నారు. ఈ క్రమంలో చర్యలు తీసుకునేందుకు ఆర్బీఐ సిద్ధమయింది. ఈ సందర్భంగా రవిప్రకాష్ కీలకమైన విషయాలతో ట్వీట్ చేశారు. మేఘా కృష్ణారెడ్డి , యూరో ఎగ్జిమా బ్యాంక్ కలిసి చేస్తున్న ఫేక్ బ్యాంక్ గ్యారంటీల విషయంలో తాను నిజాలను బయట పెట్టినందుకు తనపై రూ. వంద కోట్ల పరువు నష్టం దాఖలు చేశారని అయినా నిజాలు బయట పడుతున్నాయన్నారు. చిన్న చిన్న కాంట్రాక్టర్లకు నోటీసులు జారీ చేసే ఈడీ మేఘా కృష్ణారెడ్డిని ఎందుకు పట్టించుకోవడం లేదని రవిప్రకాష్ ప్రశ్నిస్తున్నారు.

నకిలీ బ్యాంక్ గ్యారంటీలు పెట్టి రూ. లక్షల కోట్ల విలువైన కాంట్రాక్టులు పొంది.. భారతీయ కాంట్రాక్ట్ సిస్టమ్‌లో పోటీ అనేది లేకుండా చేస్తున్నారని ఆరోపించారు. అలా పొందిన కాంట్రాక్టులన్నీ నాసి రకమేనని కూలిపోయిన బ్యారేజీలు.. నీళ్లలో మునిగిపోయిన పంప్ హౌస్‌లు నిరూపిస్తున్నాయన్నారు. రాజకీయ నేతల్ని సంతృప్తి పరుస్తూ ఆయన చేస్తున్న అరాచకం వల్ల దేశ అభివృద్ధికి గండి పడుతోందని రవిప్రకాష్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

హర్షద్ మెహతా.. బ్యాంక్ నోట్స్ లో ఉన్న లోపాలను అడ్డం పెట్టుకుని బ్యాంకుల సొమ్ముతో స్టాక్ మార్కెట్ వ్యాపారం చేశారు. బ్యాంకుల్ని హర్షద్ మొహతా వాడుకుంటే.. ప్రభుత్వాలను మేఘా కృష్ణారెడ్డి వాడు కుంటున్నారని రవిప్రకాష్ చెబుతున్నారు. రూ. లక్షల కోట్ల కాంట్రాక్టులు పొంది.. ఫేక్ బ్యాంక్ గ్యారంటీలు సమర్పించి రూ. వేల కోట్ల అడ్వాన్సులు తీసుకుంటున్నారు. కానీ, పనులు చేయడం లేదు.

వివిధ రకాల అనుమతుల పేరుతో ఆయన కాలయాపన చేస్తున్నారు. ఈ లోపు ప్రభుత్వ డబ్బు మేఘానికి కంపెనీ సొంతానికి వాడుకుంటోంది. ఇంత కన్నా పెద్ద స్కాం ఉండదని.. హర్షద్ మొహతా 2.0 మేఘా కృష్ణారెడ్డి అని రవిప్రకాష్ వాదన.. మరి కేంద్ర దర్యాప్తు సంస్థలు, కేంద్రం ఎప్పుడు ఈ అంశంపై దృష్టి సారిస్తాయో మరి!

## యూజీసీ నిబంధనలు మార్చాలనుకోవడం రాజ్యాంగంపై దాడి చేయడమే

- ఇది రాష్ట్రాలపై సాంస్కృతిక దాడి చేయడమే
- ఇలాంటి చర్యలు కేంద్ర ప్రభుత్వానికి మంచిది కాదు
- పద్మ అవార్డుల విషయంలోనూ తెలంగాణకు అన్యాయం
- త్వరలోనే ప్రధానికి ఈ విషయంపై లేఖ
- యూనివర్సిటీల పునర్నిర్మాణం జరగాలి
- డా.బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




హైదరాబాద్: దేశంలో మళ్లీ రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలనే చర్చ జరగడం దురదృష్టకరం. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ కేవలం సర్టిఫికెట్ల కోసం మాత్రమే కాదు. సామాజిక బాధ్యతగా ఆనాడు పీవీ నరసింహారావు యూనివర్సిటీని ముందుకు తీసుకెళ్లారు. సమాజంలో సమస్యలకు ఇక్కడి నుంచే పరిష్కారం మొదలు కావాలి. ప్రధాని మోదీకి ఈ వేదికగా విజ్ఞప్తి చేస్తున్నా.మీరు యూజీసీ నిబంధనలు మార్చాలనుకోవడం రాజ్యాంగంపై దాడి చేయడమే. ఇది రాష్ట్రాలపై సాంస్కృతిక దాడి చేయడమే ఇలాంటి చర్యలు కేంద్ర ప్రభుత్వానికి మంచిది కాదు ఇది అనవసర వివాదాలకు దారితీస్తుంది. రాష్ట్రాల అధికారాన్ని కేంద్రం గుంజుకోవడం మాపై దాడిగానే భావిస్తాం.

మా హక్కులను వదులుకోవడానికి మేం సిద్ధంగా లేం. యూజీసీ నిబంధనల మార్పు నిర్ణయాన్ని కేంద్రం వెనక్కి తీసుకోవాల్సిందే. అలా చేయకపోతే అవసరమైతే నిరసనలకు వెనకాడం.రాష్ట్రాల అధికారాలను ఒక్కొక్కటిగా కేంద్రం తీసుకుంటూ వెళితే..రాష్ట్రాలు కేవలం పన్నుల వసూలు చేసే సంస్థలుగా మిగలాల్సి వస్తుంది. రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలగకుండా మేధావులు ఆలోచన చేయాలి.

విద్యా హక్కును దూరం చేసే హక్కు పాలకులకు ఎవరూ ఇవ్వలేదు. నిర్లక్ష్యానికి గురవుతున్న విద్యావ్యవస్థను గాడిన మిగతా.. 2లో

## ఏపీ, తెలంగాణ కమలదళపతులుగా సుజనా, రామచందర్‌రావు?

- ఈ నెలాఖరున ప్రటన
- పూర్తయిన జిల్లా అధ్యక్షుల ఎంపిక
- ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా సుజనా చౌదరి
- మళ్లీ తనకే ఇవ్వాలంటున్న పురందేశ్వరి
- ఎమ్మెల్యేలు, సీనియర్ల మద్దతు చౌదరికే
- పార్థసారథికి లక్ష్మణ్ ఒక్కరి మద్దతే
- తెలంగాణ అధ్యక్షుడిగా రామచందర్‌రావు ఖరారు
- సంఘ్, సీనియర్ల మద్దతు ఆయనకే
- ఈటల పేరుపై సంఘ్ విముఖత





(మహానాడు ప్రత్యేక ప్రతినిధి)

రెండు తెలుగు రాష్ట్రాల బీజేపీ అధ్యక్షుల ఎంపిక ప్రక్రియ దాదాపు పూర్తయింది. జిల్లా అధ్యక్షుల ఎంపికను పూర్తి చేసిన బీజేపీ నాయకత్వం ఇక రాష్ట్ర అధ్యక్షుల ఎంపికపై దృష్టి సారించింది. పేరుకు జిల్లా అధ్యక్షుల అభిప్రాయ సమీకరణ అని చెబుతున్నప్పటికీ, జాతీయ నాయకత్వం సూచించిన వారికే అధ్యక్ష పదవి దక్కుతుందన్నది బహిరంగ రహస్యమే.

ఆ ప్రకారంగా ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా కేంద్రమాజీ మంత్రి, విజయవాడ ఎమ్మెల్యే సుజనా చౌదరి, తెలంగాణ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిగా ఎన్.రామచందర్‌రావు ఎంపిక దాదాపు ఖరారయిందని, ప్రకటన లాంఛనమేనని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. నెలాఖరుకు వీరి పేర్లు ప్రకటించనున్నారు. వీరిలో సుజనా చౌదరి గతంలో రెండుసార్లు రాజ్యసభ ఎంపీ, ఒకసారి మోదీ మంత్రివర్గంలో కేంద్రమంత్రిగా పనిచేశారు. ఆయనకు వివాదరహితుడిగా, పెద్దమనిషిగా పేరుంది.

ఇక రామచందర్‌రావు పుట్టు బీజేపీ. ఏబీవీపీ నేతగా విద్యార్థి రాజకీయాల నుంచి బీజేవైఎం, లీగల్ సెల్, బీజేపీలో వివిధ స్థాయిలో పనిచేశారు. ఎమ్మెల్సీగా ఎన్నికల్లో గెలిచిన ఆయనకు, సంఘ్ నుంచి తిరుగులేని మద్దతుంది. ప్రధానంగా హైదరాబాద్‌లో పోలీసులపై ఆయన చేసిన పోరాటం ఇప్పటికీ అందరికీ గుర్తే. అరుణ్ జైట్లీ హయాంలో ఆయన చక్రం తిప్పారన్న పేరుంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డాతో సన్నిహిత సంబంధాలున్నాయి. పైగా వివాదరహితుడు, గ్రూపులు కట్టరన్న పేరు ఆయనకు ప్లస్ పాయింట్‌గా మారింది.

ఏపీలో అధ్యక్ష పదవి కోసం ప్రధానంగా ముగ్గురి మధ్య పోటీ నడిచినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. తన హయాంలో పార్టీకి 8 ఎమ్మెల్యే, మూడు ఎంపీ సీట్లు వచ్చినందున తిరిగి తననే కొనసాగించాలని, ప్రస్తుత అధ్యక్షురాలు పురందేశ్వరి కోరుతున్నట్లు సమాచారం. అయితే వివిధ కారణాలతో ఆమెను కొనసాగించేందుకు, నాయకత్వం సుముఖంగా లేదన్నది పార్టీ వర్గాల్లో జరుగుతున్న సమాచారం. ఇక ఎమ్మెల్యే పార్థసారథి తనకు బీసీ కోటాలో అధ్యక్ష పదవి ఇవ్వాలని కోరుతున్నారు. అయితే ఆయనకు ఓబీసీ జాతీయ కన్వీనర్, మిగతా.. 2లో

## కేసీఆర్, కేటీఆర్‌కు పేదలకు రేషన్ కార్డు ఇవ్వాలన్న జ్ఞానం లేదు

- దోపిడికి మీలాగా మేం పోటీ పడం
- నా కుటుంబంలో ఎవరికైనా పదవి ఇచ్చానా?
- ఇందిరమ్మ ఇళ్లు అనగానే వైఎస్ రాజశేఖర్ రెడ్డి గుర్తుకు వస్తారు
- కొడంగల్ యువకులు ఇంకా లుంగీ కట్టుకొని బస్టాండుల్లో తిరగాలా?
- ఒక్క కొడంగల్‌లో 34 వేల ఇళ్లు పేదలకు ఇప్పించగలిగాం
- చంద్రవంచ గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి



కొడంగల్: ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో భాగంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులను చంద్రవంచగ్రామంలో ప్రారంభిస్తున్నాం.. స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి 2022 వరకు కొడంగల్ నియోజకవర్గానికి జరగాల్సిన న్యాయం జరగలేదు.

కాంగ్రెస్ కార్యకర్తలు ఎంతో కష్టపడి నన్ను ఎమ్మెల్యేగా ఎన్నుకుంటే సోనియాగాంధీ నన్ను రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా నియమించారు.ముఖ్య మంత్రి అయ్యాక కొడంగల్‌కు ఎక్కువ సమయం ఇవ్వలేకపోతున్న భూమికి, విత్తుకు ఎంత అనుబంధమో కాంగ్రెస్ కు రైతులకు అంత అనుబంధం ఉంది. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి మిగతా.. 2లో



07

రాజ్ భవన్‌లో ఘనంగా 'ఎట్ హోం'



05

కాస్కో కేటీఆర్...



03

త్వరలో విశ్వగురు స్థానంలో భారత్

## సింగపూర్‌లో ఘనంగా ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకలు

- తరలి వచ్చిన తెలుగు సంఘాలు
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- ఎన్టీఆర్ కమిటీ లిటరేచర్ ప్రచురణ 'తారకరామం' పుస్తకం ఆవిష్కరణ
- టి.డి. జనార్ధన్ రూపొందించిన 'గుండెల్లో గుడికట్టినామయ్యా' పాట 'ఆవిష్కరణ'



సింగపూర్: ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకలు ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలలో జరుగుతున్న క్రమంలో జనవరి 26న భారతదేశ రిపబ్లిక్‌డే నాడు సింగపూర్‌లోని ఆర్యసమాజ్ ఆడిటోరియంలో 'జైఎన్టీఆర్ టీమ్' సింగపూర్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు దాదాపు 500 మంది ఆహుతుల సమక్షంలో ఘనంగా, రమణీయంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఇండియా నుంచి ప్రత్యేకంగా విచ్చేసిన నందమూరి తారకరామారావు గారి తనయులు నందమూరి రామకృష్ణ, ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్, తెలుగు దేశం పొలిట్‌బ్యూరో సభ్యులు టి.డి.జనార్ధన్, ప్రముఖ సినీ నటులు ఎం. మురళీమోహన్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. 'జైఎన్టీఆర్ టీమ్ సింగపూర్' తరపున రేణుకుమార్ కన్నెగంటి, సురేష్ మొద్దుకూరి, వెంకట్ భీమినేని, కరుణాకర్ కంచేటిలు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. తొలుత దీపప్రజ్వలనచేసి, ఎన్టీఆర్ విగ్రహానికి అతిథులు పూలమాలాలంకరణ చేయడంతో మిగతా.. 2లో

జనం గుండె చప్పుడు

# మహానాడు

2

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ సోమవారం 27, జనవరి 2025 ‖





పరేడ్ గ్రౌండ్స్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## ఏపీ, తెలంగాణ కమలదళపతులుగా సుజనా, రామచందర్‌రావు?

మొదటి పేజీ తరువాయి..

ఎంపి డాక్టర్ లక్ష్మణ్, రాష్ట్ర మాజీ అధ్యక్షుడు సోము వీర్రాజు మినహా, ఎవరూ మద్దతునివ్వడం లేదంటున్నారు. పైగా ఆయన గత ఎన్నికల్లో పార్టీ సీటు ఇచ్చినా చివరి నిమిషంలో రాజీనామా చేసి, కర్నూలు టీడీపీ ఎంపీగా పోటీ చేసేందుకు ప్రయత్నించిన వైనాన్ని గుర్తు చేస్తున్నారు. ఆ కోణంలో చూస్తే ఆయనకు అధ్యక్ష పదవి కష్టమంటున్నారు.

పార్టీలో తొలినుంచీ పనిచేస్తున్న మాజీ ఎమ్మెల్సీ మాధవ్‌కు.. పార్టీ శాసనసభాపక్ష నేత విష్ణుకుమార్‌రాజు, కాశివిశ్వనాథరాజు మద్దతులేదు. గతంలో ఆయనకు సంఘ్ మద్దతు ఉన్నప్పటికీ, ఇప్పుడు వారి మద్దతులేదన్న ప్రచారం జరుగుతోంది. నెల్లూరు జిల్లా నుంచి సీనియర్ నేత సురేష్‌రెడ్డి కూడా అధ్యక్ష పదవి ఆశిస్తున్నారు. మరో సీనియర్ నేత విష్ణువర్దన్‌రెడ్డి కూడా అధ్యక్ష పదవి ఆశిస్తున్నట్లు చెబుతున్నారు.

సీనియర్ నేత పురిఘళ్ల రఘురామ్ కూడా, సంఘ్ ఆశీర్వాదంతోనే అధ్యక్ష పదవి ఆశిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఢిల్లీలో అగ్రనేతలతో సత్సంబంధాలున్న రఘురామ్, బ్రాహ్మణ కోటాలో అధ్యక్ష పదవి ఆశిస్తున్నారు. వి.రామారావు తర్వాత బీజేపీలో బ్రాహ్మణులకు అధ్యక్ష పదవి ఇవ్వలేదన్నది ఆయన వాదన. అదే సమయంలో కమ్మ సామాజికవర్గానికి చెందిన గుంటూరు నేత జయప్రకాష్ కూడా అధ్యక్ష పదవి ఆశిస్తున్నారు.

అయితే వివిధ సమకరణల దృష్ట్యా.. కేంద్రమాజీ మంత్రి సుజనా చౌదరికే రాష్ట్ర అధ్యక్ష పదవి ఖరారు అయినట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం టీడీపీతో సమన్వయం చేసుకోవడం, అదే సమయంలో పార్టీకి విధేయతగా ఉండటం అవసరం. ఒకవైపు టీడీపీ-జనసేనతో సమన్వయం నిర్వహిస్తూనే, మరోవైపు పార్టీని విస్తరించడం నాయకత్వ లక్ష్యం. ఈ అంశాల్లో ఏ వర్గానికీ చెందని వివాదరహితుడైన సుజనా చౌదరి అర్హులని జాతీయ నాయకత్వం భావిస్తోంది.

అటు మంత్రి, ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలు కూడా సుజనా వైపే మొగ్గు చూపిస్తున్న క్రమంలో ఆయన పేరు దాదాపు ఖరారయిందంటున్నారు. సంఘ్‌కు ఆయనపై పూర్తి అనుకూలత లేకపోయినా, వ్యతిరేకత మాత్రం లేకపోవడం సుజనాకు ప్లస్ పాయింటని పార్టీ సీనియర్లు విశ్లేషిస్తున్నారు. సుజనా అధ్యక్షుడయితే, తమపై ఆర్ధికభారం పడదన్నది మిగిలిన వారి భావనగా కనిపిస్తోంది. పైగా ఆయన తనకు అధ్యక్ష పదవి ఇవ్వాలని ఎవరిపైనా ఒత్తిడి చేయడం లేదు. అవకాశం ఇస్తే చేద్దామన్న భావనతో ఉన్న సుజనా నైజం.. నాయకత్వానికి తెలిసిందుకే, ఆయన పేరు దాదాపు ఖరారు చేసిందంటున్నారు.

ఇక తెలంగాణలో మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ అధ్యక్ష పదవి కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. తెలంగాణ బీసీల్లో అత్యధికంగా ఉన్న ముదిరాజ్ సామాజికవర్గానికి చెందిన వారు కావడం, ఆయనకు కలసి వస్తుందన్నది ఆయన భావనగా కనిపిస్తోంది. తొలుత అధ్యక్ష పదవి కోసం కొంతమంది ఎంపీల పేర్లు వినిపించినప్పటికీ.. ఇప్పుడు కేవలం రాంచందర్‌రావు-ఈటల రాజేందర్ పేర్లు మాత్రమే వినిపిస్తున్నాయి.

అయితే రాజేందర్‌కు సంఘ్ నుంచి మద్దతు లేదు. అటు మిగిలిన ఎంపీల మద్దతు కూడా లేదు. కనీసం పార్టీ సీనియర్ల నుంచి కూడా మద్దతు లేకపోవడం ఈటలకు మైనస్‌గా మారింది. ప్రధానంగా బండి సంజయ్ ఆయనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

అదే సీనియర్ నేత రామచందర్‌రావు అయితే అందరికీ అనుకూలంగా ఉంటారని, ఆయనకు ప్రత్యేకంగా వర్గమంటూ లేనందున, ఆయనతో స్వేచ్ఛగా మాట్లాడటం సులభమన్నది సీనియర్ల భావన. ఆ కోణంలోనే రామచందర్‌రావును వారు బలపరుస్తున్నారు. ఈపాటికే వారంతా జాతీయ సహ ప్రధాన కార్యదర్శి శివప్రకాష్‌జీకి తమ అభిప్రాయం వెల్లడించినట్లు సమాచారం. ఒక ప్రత్యేక కారణంతో తెలంగాణ బీజేపీ ప్రముఖులంతా ఈటలకు బదులు రామచందర్‌రావునే బలపరుస్తున్నారన్న చర్చ జరుగుతోంది.



జనవరి 26 గణతంత్ర దినోత్సవ వేడుకలో భాగంగా నెక్లెస్ రోడ్ లోని పీపుల్స్ ప్లాజాలో విద్యార్థుల కోలాహలం, జన సందోహం మధ్య, సాంస్కృతిక కార్యక్రమాలతో మొదలైన భారతమాత మహా హారతి వేడుక.

## యూజీసీ నిబంధనలు మార్చాలనుకోవడం రాజ్యాంగంపై దాడి చేయడమే

మొదటి పేజీ తరువాయి..

పెట్టేందుకు మా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా యూనివర్సిటీలను బలోపేతం చేసేందుకు వీసీలను నియమించాం. వందేళ్ల తరువాత ఉస్మానియా యూనివర్సిటీకి దళిత సామాజిక వర్గానికి చెందిన విద్యావేత్తను వీసీగా నియమించాం.

యూనివర్సిటీల్లో టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి అవసరమైన చర్యలు చేపట్టాలని వీసీలను ఆదేశించాం. తెలంగాణ సమాజానికి చికిత్స అందించాల్సిన బాధ్యత యూనివర్సిటీ వీసీలపై ఉంది. పదేళ్లకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయండి..అమలు చేసే బాధ్యత మేం తీసుకుంటాం. యూనివర్సిటీలను ప్రైవేటీకరణ చేయాలన్న ఆలోచన చేస్తే అది మంచిది కాదు.

రాష్ట్రంలో యూనివర్సిటీల పునర్నిర్మాణం జరగాలి. దేశానికి పీవీ నర్సింహారావు, జైపాల్ రెడ్డి లాంటి వారిని అందించిన ఘనత యూనివర్సిటీలదే రంగుల గోడలు అద్దాల మేడలు అభివృద్ధి కాదని బాబా సాహెబ్ అంబేద్కర్ చెప్పారు. చిట్టచివరి పేదల వరకు సంక్షేమ ఫలాలు అందాలన్న అంబేద్కర్ ఆశయంతో మా ప్రభుత్వం పనిచేస్తుంది. యూజీసీ నిబంధనలు మార్చి రాష్ట్రాల పరిధి నుంచి



యూనివర్సిటీలపై అధికారాలను తప్పించాలని కుట్రలు చేస్తున్నారు విశ్వవిద్యాలయాలపై ఆధిపత్యం చెలాయించాలనే ఆలోచన వెనక ఒక పెద్ద కుట్ర ఉంది. యూనివర్సిటీలపై ఆధిపత్యం కేంద్రం చేతుల్లోకి వెళితే కొంతమంది చేసే విషప్రచారానికి యూనివర్సిటీలు వేదికలు కాబోతున్నాయి. పద్మ అవార్డుల విషయంలోనూ కేంద్ర ప్రభుత్వం



తెలంగాణకు అన్యాయం చేసింది. గద్దర్, చుక్కా రామయ్య, అందెశ్రీ, గోరటి వెంకన్న, జయధీర్ తిరుమల రావు లాంటి వారిని గుర్తించకపోవడం దారుణం. పద్మ అవార్డులపై ఈ వేదికగా మా అసంతృప్తిని కేంద్రానికి తెలియజేస్తున్నాం. త్వరలోనే ప్రధానికి ఈ విషయంపై లేఖ రాయబోతున్నాం..

## కేసీఆర్, కేటీఆర్‌కు పేదలకు రేషన్ కార్డు ఇవ్వాలన్న జ్ఞానం లేదు

మొదటి పేజీ తరువాయి..

రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వడంతో పాటు విద్యుత్ బకాయిలను రద్దు చేశారు. యూపీఏ హయాంలో మన్మోహన్ సింగ్, సోనియా గాంధీ దేశ వ్యాప్తంగా 72 వేల కోట్ల రైతు రుణమాఫీ చేశారు. ఆనాటి ప్రభుత్వం వ్యవసాయం అంటే దండుగ కాదు పండుగ అని నిరూపించారు.

రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి చేసి చూపించాం. ఆగస్టు 15న 22.50 లక్షల రైతులకు 21 వేల కోట్ల రుణమాఫీ చేసి వారిని రుణవిముక్తి చేశాం. మొదటి విడత రైతు భరోసా లో భాగంగా దాదాపు 7 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో వేశాం. దేశంలోనే ఏ రాష్ట్రం చేయని విధంగా మొదటి యేడాదిలోనే 55,145 ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం.వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ తో పాటు 50 లక్షల పేదల ఇళ్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం.

తెలంగాణలో 50 లక్షల కుటుంబాలకు 500 రూపాయలకే మహిళలకు గ్యాస్ సిలిండర్ ఇస్తున్నాం.120 కోట్ల ఆడబిడ్డలు 13 నెలలు గా ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం చేశారు. ఆడబిడ్డల ఉచిత ప్రయాణం కోసం ఇప్పటి వరకు ఆర్టీసీ కి 4000 కోట్లు ప్రభుత్వం చెల్లించింది.పేదలను ఇంకా ఆదుకోవాల్సిన అవసరం ఉంది..

గతంలో రైతు భరోసా సాయం 5000 రూపాయలు ఉంటే ఈ సారి ఎకరానికి యేడాదికి 12 వేల రూపాయలకు పెంచాం. ప్రతి యేడాది 20 వేల కోట్ల రూపాయలను 70 లక్షల మంది రైతులకు రైతు భరోసా కింద రైతులకు చెల్లిస్తాం. రాత్రి 12 గంటల తర్వాత ప్రతి రైతుకు ప్రతి ఎకరానికి ఆరు వేల రూపాయల రైతు భరోసా సొమ్ము పడుతుంది.

రాష్ట్రంలోని లక్షలాది రైతులను ఆదుకోవడం కోసం చంద్రవంచ గ్రామం నుంచి రైతు భరోసా ను ప్రారంభిస్తున్నాం. నా పాదయాత్రలో అనేక మంది భూమి లేని పేదలు తమకు సాయం అందించాలని కోరారు.

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమి లేని పేదలకు ప్రతి యేడాది 12 వేల రూపాయలను చెల్లిస్తాం. 10 లక్షల కుటుంబాలకు ఈ కార్యక్రమం ద్వారా ఆదుకుంటాం. రాత్రి 12 గంటల తర్వాత వారి ఖాతాల్లో డబ్బులు పడతాయి. ఇందిరమ్మ ఇళ్లు అనగానే వైఎస్ రాజశేఖర్ రెడ్డి గుర్తుకు వస్తారు. 2004 నుంచి 2014 వరకు పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం.ఒక్క కొడంగల్ లో 34 వేల ఇళ్లు పేదలకు ఇప్పించగలిగాం.. కొడంగల్ కు పెద్ద ఎత్తున ఇళ్ల కేటాయింపు పైన కేసీఆర్ కు కడుపు మండి సీబీసీఐడీ విచారణ వేశారు.

కేసీఆర్ హయాంలో ఎవరికి డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వలేదు. మార్చి 31 వరకు కొడంగల్ నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వబోతున్నాం. కొడంగల్ లో ప్రతి పేదవాడిని ఇంటి వాడిని చేసే బాధ్యత మీ సోదరుడి గా తీసుకుంటా. వచ్చే నాలుగేళ్లలో 15 నుంచి 20 వేల ఇళ్లు కొడంగల్ లో ఇస్తాం.. 80 వేల పుస్తకాలు చదివిన మేధావి కేసీఆర్ కు, అమెరికాలో చదివి వచ్చిన కేటీఆర్ కు కనీసం పేదలకు రేషన్ కార్డు ఇవ్వాలన్న జానం లేదు..

రాష్ట్రంలో కొత్తగా 40 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు ఇవ్వాలని నిర్ణయించాం. రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్నబియ్యం ఇస్తాం. రేషన్ కార్డు పేదవాడి గుర్తింపు.. గత పదేళ్ల గా కొత్త రేషన్ కార్డు లు ఇవ్వలేదు. గ్రామ సభ లు పెట్టి అర్హుల నుంచి దరఖాస్తులు తీసుకున్నాం.




గత పదేళ్లలో ఎప్పుడైనా గ్రామాల్లో అధికారులను చూశారా? ప్రజలకు జవాబు దారి తనం గా ఉండాలనే అధికారులను గ్రామాలకు పంపించాం. ప్రజల దగ్గరే ఈ రోజు ముఖ్యమంత్రి స్వయంగా వచ్చారు. ప్రజలే రాజులు, పాలకులు.

ప్రభుత్వంలో ముఖ్యమంత్రైనా , మంత్రైనా ప్రజల దగ్గరకే వెళ్లాలన్న మార్పు తీసుకువచ్చా. ఫామ్ హౌస్ లో ఉండి గడి లు కట్టుకొని పాలన చేస్తామంటే కుదరదు. గ్రామసభల్లో అక్కడక్కడ గందరగోళం సృష్టిస్తున్నారు. కొంతమంది ని ఉసిగొల్పి చిల్లర మల్లర పంచాయతీలు పెడుతున్నారు. ప్రజలకు జవాబుదారీగా ఉంటాం.. వారి ప్రశ్నలకు సమాధానం ఇస్తాం. చెప్పింది చేసి చూపిస్తాం.

కాళేశ్వరం కూలిపోయినా ఒక కోటి యాభై ఆరు లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని పండించాం. సన్న వడ్ల కు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ఇచ్చాం. పదేళ్లు అయినా పాలమూరు రంగారెడ్డి పూర్తి కాలేదు.. కొడంగల్,నారాయణపేట ఎత్తిపోతల పథకం మొదలు కాలేదు. కృష్ణా జలాలను కొడంగల్ తీసుకురావడానికి ప్రయత్నిస్తుంటే కాళ్ల లో కట్టె పెడుతున్నారు.

గత పాలకులు ఫామ్ హౌస్‌లు, వాళ్ల సంపాదన తప్ప ప్రజల గురించి పట్టించుకోలేదు. జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి అయితే వాళ్ల మనుగడ ఉండదని అడ్డు పడుతున్నారు. 13 నెలల్లో ఒక్క రోజైనా ప్రధాన ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ అసెంబ్లీకి రాలేదు. ప్రతిపక్ష నాయకుడు అసెంబ్లీ రాకపోతే ఏమనాలి? ఆయనకు బాధ్యత లేదా? బాధ్యత లేకపోతే ఆయనకు పదవి ఎందుకు ?

కొడంగల్ నియోజకవర్గంలో పరిశ్రమల కోసం 1300 ఎకరాల భూసేకరణ చేశాం.ఇక్కడ ప్రజలను ఆదుకోవాలని పరిశ్రమలు తీసుకువస్తుంటే అధికారులపైన దాడులు చేపించారు. ఎప్పటికీ మనం వెనుకబడే ఉండాలా? కొడంగల్ యువకులు ఇంకా లుంగీ కట్టుకొని బస్టాండుల్లో తిరగాలా? కొడంగల్ కు మెడికల్, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ , జూనియర్ కాలేజీలు వద్దా? కేసీఆర్, ఆయన మనుషులు కొడంగల్ అభివృద్ధి కి అడ్డుపడుతున్నారు.

కేటీఆర్..మీ ఇంట్లో అందరూ పదవులు తీసుకున్నరు. ఏ పదవులు తీసుకోకుండా మా కుటుంబ సభ్యులు ప్రజల కోసం సేవ చేస్తున్నారు. మా కుటుంబసభ్యులు నాకు అండగా ఉంటే కళ్లలో నిప్పులు పోసుకుంటున్నారు. నేను. నా కుటుంబంలో ఎవరికైనా పదవి ఇచ్చానా?. మా కుటుంబ సభ్యులు నిస్వార్థంగా పనిచేస్తుంటే కేసీఆర్ కుటుంబం తప్పుపడుతుందోంది. దోపిడికి మీలాగా మేం పోటీ పడం. కష్టాల్లో ప్రజలకు తోడుగా నిలబడే నాయకత్వం మాది. దోచుకునే నీతి మీది.రాష్ట్రాన్ని దోచుకునేందుకు నా కుటుంబం లేదు.

నియోజకవర్గం అభివృద్ధి కోసం సొంతంగా కోట్ల రూపాయల నిధులు ఖర్చు పెట్టా..కొండంగల్ నియోజకవర్గం నుంచి నాలుగు పథకాలు రాష్ట్రానికి అంకితం ఇస్తున్నాం. ప్రతి లబ్దిదారుడికి మార్చి 31 నాటికి పథకాలన్నీ అమలు అవుతాయి. 22,500 కోట్ల తో 4 లక్షల ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తాం. వ్యవసాయ యోగమైన భూములకు మార్చి 31 లోపు 10 వేల కోట్లు రైతులకు ఇస్తాం..

ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో భాగంగా 10 లక్షల కుటుంబాలకు 6 వేల రూపాయలు అందిస్తాం.వలస పోయిన కుటుంబాలు కూడా సొంతూరులో రేషన్ కార్డులు తీసుకోవాలి.

దావోస్ నుంచి లక్షా డైబ్బై ఎనిమిది వేలకోట్ల రూపాయల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకువచ్చాం.

### తెలంగాణలో అర్ధరాత్రి నుంచి ‘భరోసా’ డబ్బులు

తెలంగాణలో ఇవాళ అర్ధరాత్రి నుంచి ‘భరోసా’ డబ్బులుపడనున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించబోయే రైతు భరోసా, ఆత్మీయ భరోసా పథకాలకు సంబంధించిన డబ్బులు లబ్ధిదారుల అకౌంట్లలో అర్ధరాత్రి నుంచి జమ అవుతాయని అధికారులు చెబుతున్నారు. నేడు ఆదివారం సెలవు కావడంతో అర్ధరాత్రి 12 గంటల తర్వాత లబ్ది దారుల ఖాతాల్లో డబ్బు జమ కానున్నట్లు అధికారులు తెలిపారు. పంట సాగు చేస్తున్న రైతులకు ఎకరాకు రూ. 6వేలు, భూమి లేని వ్యవసాయ ఆధారిత కుటుంబాలకు రూ.6వేలను అకౌంట్లలో వేయనున్నారు.




## సింగపూర్‌లో ఘనంగా ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకలు

మొదటి పేజీ తరువాయి..

కార్యక్రమం మొదల్కెంది. ప్రొ? బి.వి.ఆర్.చౌదరి, వట్టి కూటి శేషగిరి రావులు స్వాగతోపన్యాసం చేసి ఎన్టీఆర్ సినీ, రాజకీయ రంగ విశేషాలను ప్రస్తావించారు. అతిధుల పరిచయం అనంతరం సాంస్కృతిక కార్యక్ర మాలు ప్రారంభమయ్యాయి. ఎన్టీఆర్ చిత్రాల పాటలకు స్థానిక తెలుగు కుటుంబాలకు చెందిన పిల్లలు, యువతులు చేసిన నృత్యాలుబీ భరతనాట్యం



మొదల్కెన కార్యక్రమాలు అందర్నీ ఎంతగానో అలరించాయి.

ఈ సందర్భంగా ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ సభ్యులు భగీరథ సంపాదకత్వంలో వెలువరించిన ‘తారకరామం’ పుస్తకాన్నిబీ ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్ టి.డి.జనార్ధన్ ఎన్టీఆర్‌పై రూపొందించిన ‘తెలుగువారి గుండెబలం’ వీడియో సాంగ్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న నందమూరి రామకృష్ణ ప్రసంగిస్తూ ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకల్ని ప్రపంచవ్యాప్తంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈ బృహత్కర కార్యక్రమానికి శ్రీకారం చుట్టి విజయవాడలో ఎన్టీఆర్ వజ్రోత్సవ వేడుకల్ని ‘నభూతోనభవిష్యతి’గా నిర్వహించిన ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్ టి.డి.జనార్ధన్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో ఈ వేడుకల్ని నిర్వహించడానికి టి.డి.జనార్ధన్, అట్లూరి అశ్విన్‌లు చొరవ తీసుకోవడం తెలుగువారందర్నీ సమన్వయం చేసుకోవడం అభినందనీయమన్నారు. తన తండ్రి గారైన ఎన్.టి.రామారావు నుంచి తాము క్రమశిక్షణ, సభ్యత, సంస్కారం వంటి ఉన్నత విలువలు నేర్చుకొన్నామని, ఆ మహోన్నత మూర్తికి కొడుకుగా జన్మించడం తన అదృష్టం అని పేర్కొన్నారు.


మురళీమోహన్ ప్రసంగిస్తూ తనకు అన్నగారితో,



తెలుగుదేశం పార్టీతో ఉన్న అనుబంధాన్ని తెలియ జేశారు. ఎన్టీఆర్ తనను సొంత సోదరుడిగా ఆదరించారని చెబుతూ, ఎన్టీఆర్‌కు భారతరత్న లభిస్తే తనలాంటి కోట్లాది మంది ఎన్టీఆర్ అభిమానులకు, తెలుగు వారికి సంతోషం కలుగుతుందన్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్ టి.డి.జనార్ధన్ ఉద్వేగభరితంగా, స్ఫూర్తిదాయకంగా మాట్లాడారు. సినీరంగంలో రారాజుగా నిలిచిన ఎన్టీఆర్ ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన ఓ ధృవతారగా అభివర్ణించారు. ఎన్టీఆర్ ముందు, తర్వాతగా తెలుగునాట రాజకీయాల్ని చెప్పుకోవాలని, రాజకీయాల్లో నైతిక విలువల్ని, ప్రజాస్వామ్య విధానాల్ని, సంక్షేమ శకాన్ని ప్రారంభించిన మహాపురుషుడు ఎన్టీఆర్ అని కొనియాడారు.

2023లో ఎన్టీఆర్ శతజయంతిని పురస్కరించుకొని ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీని ఏర్పాటు చేశామనిబీ ఎన్టీఆర్ నమ్మి ఆచరించిన మహోన్నత ఆశయాలు, సిద్ధాంతాలు, విధానాల్ని భావితరాలకు అందించాలనే లక్ష్యంతో తాము ఎన్టీఆర్‌కు సంబంధించిన అపురూప గ్రంథాలను వెలువరిస్తున్నామనిబీ అందులో ‘తారకరామం’ తాజాదనిబీ భవిష్యత్తులో మరెన్నో



పుస్తకాలు తీసుకువస్తున్నట్లు పేర్కొన్నారు.

తనకు రాజకీయంగా జన్మనిచ్చి ప్రోత్సహించిన ఎన్టీఆర్‌కు ఎంత చేసినా తక్కువే అన్నారు. హైదరాబాద్‌లో 100 అడుగుల ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం లక్ష్యంగా తమ కమిటీ కృషి చేస్తోందని తెలిపారు. కాగా, తాము చేస్తున్న ఈ కార్యక్రమాలకు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి ప్రోత్సాహం, సహకారం ఉన్నాయని తెలిపారు.దాదాపు 4 గంటలపాటు ఎంతో హృద్యంగా సాగిన ఈ కార్యక్రమానికి సింగపూర్‌లోని తెలుగు సంఘాలన్నీ హాజరు కావడం విశేషం. కార్యక్రమాలలో పాల్గొని అలరించిన వారందరికీ ముఖ్య అతిధులు చేతులు మీదుగా మెమొంటోలు బహూకరించారు. జై ఎన్టీఆర్ టీమ్ సభ్యులు సర్వేష్, కురిచేటి కరుణాకర్‌లు వందన సమర్పణ చేశారు.

## నందమూరి చేసిన పాపమేమి?

మొదటి పేజీ తరువాయి..

సహజం.. సమంజసమే. కవులు, కళాకారులు, రచయితలు, సామాజికవేత్తలకు కొదవలేని తెలంగాణ గడ్డ చేసిన పాపమేమిటో అర్ధం కాదు. పోనీ అసలు తెలంగాణ సర్కారు ఎవరి పేర్లనూ సిఫారసు చేయలేదా అంటే, అదీ కాదు. గద్దర్, చుక్కా రామయ్య, అందెశ్రీ, గోరటి వెంకన్న, జయధీర్ తిరుమలరావుకు అవార్డులివ్వాలని రేవంత్ సర్కారు సిఫార్సు చేసినా, వాటిని కేంద్రం బుట్టదాఖలు చేసినట్లు కనిపిస్తూనే ఉంది. విద్యారంగంలో లబ్ధప్రతిష్ఠుడైన చుక్కా రామయ్య ఎవరో తెలియని మొఖాలు కమిటీలో ఉండటం విద్యావంతులు చేసుకున్న ఖర్మ. పోనీ పద్మాలు అందుకున్న వారిలో చాలామంది తెలుగువారిలో హైదరాబాద్‌లోనే ఉంటున్నప్పటికీ, వారి మూలాలన్నీ ఏపీవన్న చర్చను పరిగణనలోకి తీసుకోవలసిందే. అయితే వారిలో చాలామంది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి హైదరాబాద్‌లో నివసిస్తున్న వారన్నదీ విస్మరించకూడదు.

పోనీ చుక్కా రామయ్య, అందెశ్రీ, గోరటి వెంకన్న, జయధీర్ తిరుమలరావు, గద్దర్ గురించి తెలంగాణ సమాజానికి తెలియదా అంటే, వారంతా ఆయా రంగాల్లో లబ్ధప్రతిష్ఠులే. గద్దర్‌కు వామపక్ష తీవ్రవాద నేపథ్యం ఉంది కాబట్టి, ఆయనకు అవార్డు ఇవ్వలేదంటే అర్ధం చేసుకోవచ్చు. రేవంత్ సర్కారు ఏదో ఆశించి ఆయన పేరిట సినిమా అవార్డులు పెడితే పెట్టి ఉండవచ్చు. సినిమాలతో ఎలాంటి సంబంధం లేని ఆయన పేరిట అవార్డులిచ్చి, ఎవరినో మెప్పించే ప్రయత్నం చేసి ఉండవచ్చు. కానీ బీజేపీ నాయకత్వంలోని



కేంద్రం, ఆయనను వామపక్ష తీవ్రవాద మద్దతు దారుగానే చూసి ఉండటంలో తప్పులేదు. ఎవరి కోణం వారిది. ఆ కోణాన్ని తప్పుపట్టడానికి లేదు. మరి మిగిలిన వారంతా తెలంగాణకే కాదు, యావత్ తెలుగువారందరికీ తెలిసిన ముఖాలే కదా? మరి కమిటీలో ఉన్న ఆ ముఖాలు వారినెందుకు గుర్తించలేదు? బహుశా తెలంగాణలో కాంగ్రెస్ సర్కారు ఉండటమే దానికి కారణమనుకోవాలా? మరి అదే నిజమైతే మందకృష్ణకు అవార్డు ఎలా ఇచ్చారన్న ప్రశ్నలకు, సమాధానం ఇవ్వాల్సింది కమలదళాలే. గత ఎన్నికల్లో మంద కృష్ణ, బీజేపీకి బాజాప్తా భాజాపాకు మద్దతునిచ్చినందుకే అవార్డు ఇచ్చారా? అన్న ప్రశ్నలకూ కేంద్రమే సమాధానం ఇచ్చుకోవాలి.

దళిత నేత మందకృష్ణకు అవార్డు ఇచ్చిన కేంద్రం, బీసీ నేత ఆర్.కృష్ణయ్యకూ అదే చేత్తో అవార్డు ఇస్తే పోయేదికదా? ఆయనేం పాపం చేశారు? బీసీల కోసం చేస్తున్న ఉద్యమాలు సరిపోవా? బంతిలో వలపక్షం ఎందుకు? రేవంత్ సర్కారు సిఫార్సు చేసింది కాబట్టి, అర్హులను విస్మరించడం మంచిదికాదన్న మేధావుల ప్రశ్నలకు బదులిచ్చేదెవరు?

డిజిటల్ న్యూస్ పేపర్

సోమవారం 27, జనవరి 2025

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ మీడియాలో ..

# జయహో "మహానాడు"

# 3,21,041

## ఈ-పేపర్ పాఠకులకు సగర్వంగా సవినయంగా సెల్యూట్



మార్చి 1న ప్రారంభమైన మన

మహానాడు ప్రస్థానంలో కలిసి నడుస్తున్న

మా అభిమాన పాఠకుల

అనుబంధానికి వందనం





సీనియర్ జర్నలిస్ట్

మార్తి సుబ్రమణ్యం

సంపాదక సారథ్యంలో





బోడెపూడి సుబ్బారావు (BSR)

సారథ్యంలో



జనం గుండె చప్పుడు

# మహానాడు

03

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 27, జనవరి 2025

## సినీ 'పద్మా'లు!

**(వెంకటేశ్వర్లు)**

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మ అవార్డుల్లో సినిమా రంగం నుంచి పద్మ భూషణ్ అవార్డు నందమూరి బాలకృష్ణను వరించింది. అయితే ఇప్పటివరకు టాలీవుడ్ నటులలో చాలా తక్కువ మందికి ఈ అవార్డ్ వచ్చింది. ఎన్టీఆర్‌కు 1968లో పద్మశ్రీ వచ్చింది. అక్కినేని నాగేశ్వరరావును పద్మశ్రీ, పద్మ భూషణ్, పద్మ విభూషణ్ అవార్డులు వరించాయి. సూపర్ స్టార్ కృష్ణకు పద్మభూషణ్ అవార్డు రాగా.. మెగాస్టార్ చిరంజీవికి పద్మ భూషణ్, పద్మ విభూషణ్ అవార్డులు వచ్చాయి.







# త్వరలో విశ్వగురు స్థానంలో భారత్

- **76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు**
- **వైద్య ఆరోగ్య మరియు వైద్య విద్యాశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ట్వీట్**

**అమరావతి:** 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నా తోటి భారతీయులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు మరియు అభినందనలు



తెలియజేస్తున్నాను. 75 ఏళ్ల క్రితం ఈ రోజున....వివక్ష, అసమానత మరియు దోపిడీతో కూడిన శతాబ్దాల విదేశీ పాలనకు ముగింపు పలికే భారత రాజ్యాంగాన్ని అమలులోకి తెచ్చుకొని మన భవితను మనమే నిర్మించుకునే బాధ్యతల్ని మన చేతుల్లోకి తీసుకున్నాం.

1950లో ఈ రోజున అమల్లోకొచ్చిన రాజ్యాంగం ద్వారా భారతదేశ ప్రజలు నిర్ణయించిన మేరకు చట్టబద్ధమైన మరియు ప్రజాస్వామ్య పాలనా వాతావరణంలో సార్వభౌమ భారతదేశంలోని పౌరులందరికి న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం కల్పించి సోదరభావాన్ని పెంపొందించడం మన పవిత్ర రాజ్యాంగం లక్ష్యంగా పెట్టుకుంది. గత 75 ఏళ్లలో గణతంత్ర భారత్ వివిధ రంగాలలో పురోగతిని చూసింది కానీ... కొందరి పాలకుల దుష్పరిపాలన, అవినీతి మరియు అసమర్థత కారణంగా అభివృద్ధి చెందిన దేశాలతో సమానంగా ఎదగలేకపోయం.

ఎన్నోఅవకాశాలనుజారవిడుచుకొని అమల్యాసమయన్ని కోల్పోయాం. మన ప్రజల శక్తిసామర్థ్యాల్ని పూర్తి స్థాయిలో ఉపయోగించు కోలేదు. ఎమెర్జెన్సీ కాలంలో దేశ స్థాయిలోనూ, రాష్ట్రాల్లో పలు సందర్భాల్లో రాజ్యాంగ స్ఫూర్తిపై దాడులు జరిగినా ప్రజలు వాటిని ఎదిరించి తిప్పి కొట్టారు. 2019-24లో మన రాష్ట్రంలో తీవ్ర రాజ్యాంగ ఉల్లంఘన జరిగింది. ప్రజలు తమ స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో ప్రజలంతా ఏకమై గత సంవత్సరం ఎన్నికల్లో రాజ్యాంగ వ్యతిరేక శక్తులను గుణ పాఠం చెప్పారు.

2014 నుండి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శక్తివంతమైన మరియు దార్శనిక నాయకత్వంలో గణతంత్ర భారత దేశం అన్ని రంగాల్లో విశ్వ గురువుగా ఆవిర్భవించడానికి ధృడంగా కృషి చేస్తోంది. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ కూడా అదే బాటలో పయనిస్తోంది. ఈ చారిత్రాత్మక రోజున, సమృద్ధిగా ఉన్న మన విస్తృత శ్రేణి మానవ, మేధో, సాంస్కృతిక మరియు సహజ వనరుల్ని

ఉత్తమ స్థాయిలో ఉపయోగించుకుంటూ... విశ్వగురువుగా ఆవిర్భవించడం ద్వారా మన మాతృభూమి భారతదేశాన్ని అన్ని రంగాలలో ప్రపంచంలోనే అత్యుత్తమ స్థాయి దేశంగా తీర్చిదిద్దేందుకు మనం పునరంకితమవుదాం.

# పద్మ అవార్డుల పంపిణీ తెలంగాణ ఆత్మగౌరానికి ప్రశ్నార్ధకంగా మారింది

- **ప్రభుత్వం సూచించిన ఐదుగురిలో ఒక్కరికి కూడా అవార్డులు ఇవ్వకపోవడం అన్యాయం**
- **ఆంధ్రప్రదేశ్ సూచించిన వారికి ఇచ్చి తెలంగాణ ప్రభుత్వం సూచించిన వారికి ఇవ్వకపోవడం అన్యాయం**
- **కేంద్రం ప్రకటించిన పద్మ అవార్డులపై స్పందించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**



**ఖమ్మం:** మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ ఇవ్వడం అభినందనీయం. కేంద్ర ప్రభుత్వం పద్మ అవార్డుల పంపిణీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు, అస్తిత్వానికి, ఆత్మగౌరానికి ప్రశ్నార్థకంగా మారింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు, సమాజం కోసం, కలల కోసం తమ జీవితాలను త్యాగం చేసిన ఐదుగురు పేర్లను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా సిఫారసు చేసిన కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది.

ఒక్కరికి కూడా అవార్డు ఇవ్వకపోవడం శోచనీయం. వీరిలో ఒక్కరికి కూడా అర్హత లేదా? తెలంగాణ రాష్ట్ర సాధనకు ప్రజాయుద్ధ నౌక గద్దర్, అందెశ్రీ, గోరటి వెంకన్న, జయధీర్ తిరుమల రావు పేర్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిఫారసు చేసింది.

ఫెడరల్ స్ఫూర్తికి భిన్నంగా రాష్ట్ర ప్రభుత్వం సూచించిన ఐదుగురిలో ఒక్కరికి కూడా అవార్డులు ఇవ్వక పోవడం అన్యాయం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సూచించిన వారికి ఇచ్చి తెలంగాణ ప్రభుత్వం సూచించిన వారికి ఇవ్వకపోవడం అన్యాయం.







# బాలకృష్ణకు పద్మభూషణ్ అవార్డు రావడం సంతోషకరం

- **పద్మభూషణ్ అవార్డుకు ఎంపికైన ప్రముఖ నటుడు నందమూరి బాలకృష్ణని వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

**హైదరాబాద్:** నందమూరి బాలకృష్ణ అనేక సినిమాలల్లో నటించారు. బాలకృష్ణ చిన్న వయస్సులోనే లవకుశ సినిమాలో అద్భుతమైన నటన చేశారు. ఇన్ని సంవత్సరాలుగా హీరోగా, ప్రజాప్రతినిధిగా, గత పదిహేను సంవత్సరాలుగా బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ చైర్మన్ గా వేలాదిమందికి క్యాన్సర్ నుండి విముక్తి కల్పించారు. అన్ని రంగాల్లో విశేషమైన సేవలందించిన బాలకృష్ణకి కేంద్రప్రభుత్వం పద్మభూషణ్ అవార్డు ప్రకటించడం సంతోషకరం. అందుకే స్వయంగా కలిసి అభినందించి, శుభాకాంక్షలు తెలపడం కోసం బాలకృష్ణకి ఇంటికి వచ్చాను. నా తరపున, భారతీయ జనతా పార్టీ తరపున, కేంద్ర ప్రభుత్వం తరపున బాలకృష్ణకి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.



# మచిలీపట్నంలో మెడికోల మధ్య కొట్లాట!

- **ర్యాంగింగే కారణం**
- **పక్క ఊరులో ప్రిన్సిపాల్**
- **సెలవులో హాస్టల్ వార్డెన్**

**మచిలీపట్నం, మహానాడు:** కృష్ణాజిల్లా మచిలీపట్నంలో మెడికోల పరిస్థితి అధ్వాన్నంగా తయారైంది. లక్షలాది రూపాయల ఫీజుల రూపంలో దండుకుని కేవలం ఒక సెక్యూరిటీ గార్డుతో హాస్టల్ నడుపుతున్నారని తెలుస్తోంది. ఈ కాలేజీలో ఆదివారం ర్యాగింగ్ పేరుతో విద్యార్థులు విచ్చలవిడిగా కొట్టుకున్నారు. ఈ తతంగం అంతా కొందరు విద్యార్థులు సెల్ ఫోనులలో వీడియోలు తీసి సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడంతో తీవ్ర దుమారం రేగింది.

మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ గుంటూరు జిల్లాలో నివాసం ఉంటున్నారని తెలుస్తోంది. దీనిపై ఏ ఒక్కరు ప్రశ్నించడం లేదని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వార్డెన్ ఎక్కడ అని ప్రశ్నిస్తే సెలవులో ఉన్నారని సిబ్బంది కుంటి సాకులు చెబుతున్నారు. ఇలా అధికారులు పక్క జిల్లాల్లో నివాసం ఉంటుంటే మచిలీపట్నం మెడికల్ కళాశాలలో మెడికోలుకి బదులు సైకోలు తయారవుతారని స్థానికులు విమర్శిస్తున్నారు.

# ఆంధ్రాలో పీ4 విధానంలో పర్యాటక రంగ అభివృద్ధి!

- **ప్రపంచవ్యాప్తంగా టూరిజం కాన్ క్లేవ్ లకు సన్నాహాలు**
- **నేడు విశాఖలో ఉదయం 10 గం.లకు టూరిజం కాన్ క్లేవ్**
- **ఆసక్తి గల ఇన్వెస్టర్లు హాజరుకావొచ్చు**
- **వచ్చే నెల తిరుపతిలో మరో టూరిజం కాన్ క్లేవ్**
- **మంత్రి దుర్గేష్ వెల్లడి**

**రాజమహేంద్రవరం, మహానాడు:** పబ్లిక్, ప్రైవేట్, పీపుల్స్ పార్ట నర్ షిప్ విధానంలో రాష్ట్ర పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తున్నామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమా టోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఆదివారం రాజమహేంద్రవరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి దుర్గేష్ కూటమి ప్రభుత్వం పర్యాటక రంగ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను క్షుణ్ణంగా వివరించారు. పర్యాట కులను ఆకర్షించే విధంగా రాష్ట్రవ్యాప్తంగా టూరిజం సర్క్యూట్‌లు, యాంకర్ హబ్‌లు తదితర విభిన్న కార్యక్రమాలు, పర్యాటక ప్రాజెక్టులు చేపడుతున్నామని తెలిపారు.

పర్యాటకాన్ని వృద్ధి చేసే క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనల మేరకు పీ4 విధానంలో ముందుకు వెళ్తున్నామ న్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 27(నేడు), 2024న విశాఖపట్నంలోని నోవాటెల్ హెూటల్ లో ఉదయం 10 గంటలకు రీజినల్ టూరిజం ఇన్వెస్టర్స్ ఎంగేజ్ మెంట్ నిర్వహిస్తున్నామన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతం జిల్లాలకు సంబంధించిన పర్యాటక ప్రాజెక్టులు చేపట్టే ఆసక్తి ఉన్న వారు పాల్గొనేందుకు అవకాశం ఉందన్నారు. ఇప్పటికే 150 మంది ఇన్వెస్టర్లకు ఆహ్వానం పంపించామన్నారు. మధ్యాహ్నం నుండి ఉత్తరాంధ్ర ప్రాంత శాసన సభ్యులందరూ, ఇతర నాయకులు వారి వారి ప్రాంతాల్లో చేపట్టాల్సిన ప్రాజెక్టుల వివరాలను తెలుసుకునేందుకు, ప్రతిపాదనలు స్వీకరించేందుకు సమావేశం ఏర్పాటుచేశామన్నారు. సాయంత్రం ఇన్వెస్టర్లతో విడివిడిగా ఒక్కొక్కరితో మాట్లాడుతామన్నారు.. వారి ఆసక్తు లను వింటామన్నారు. సిద్ధంగా ఉన్న ప్రాజెక్టులను పరిశీలించి దాదాపు 15 మందితో ఎంవోయూ చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

త్వరలోనే ఫిబ్రవరిలో టూరిజం ఇన్వెస్టర్ సమ్మిట్ ఏర్పాటు చేస్తామన్నారు. సమ్మిట్ ల ద్వారా పర్యాటక రంగం అభివృద్ధి చెందడానికి గల అవకాశాలను వివరిస్తామన్నారు. ఇన్వెస్టర్లు సరైన ప్రతిపాదనలతో వస్తే ప్రభుత్వం తరపున అవసరమైన సహకారం అందిస్తామన్నారు. ల్యాండ్ పాలసీలు అందుబాటులో ఉంటే ఇవ్వడం లేదంటే ఇన్వెస్టర్ల వద్దే ల్యాండ్ ఉంటే వాటికి సింగిల్ విండో విధానంలో రాయితీలు కల్పిస్తామన్నారు.

### పెట్టుబడులకు ముందుకొచ్చిన తాజ్, ఒబెరాయ్, మేఫేర్, ఐఆర్ సీటీసీ

తాజ్, ఒబెరాయ్, మేఫేర్, ఐఆర్ సీటీసీ తదితర సంస్థలు పెట్టు బడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయని మంత్రి తెలిపారు. ఐఆర్ సీటీసీ తో ఇప్పటికే ఎంవోయూ కుదుర్చుకున్నామన్నారు. ఒబెరాయ్ సంస్థ రాష్ట్రంలో ఐదు ప్రాంతాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చారని గుర్తుచేశారు. ఇప్పటికే పిచ్చుక లంక ప్రాంతాన్ని సందర్శిం చారని తెలిపారు. బోర్డు మీటింగ్ అనంతరం ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు వారు ముందుకొస్తారని వివరించారు.

### త్వరలోనే మారేడుమిల్లి ఉత్సవ్

తొలుత మారేడుమిల్లి ఉత్సవ్ ప్రారంభించి స్థానికంగా ఉన్న అవకాశాలను ఇన్వెస్టర్లకు తెలిపి తద్వారా మారేడుమిల్లి ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నామని మంత్రి దుర్గేష్ తెలిపారు. రంపచోడవరం, మారేడుమిల్లిలు అటవీ ప్రాంతాలని అక్కడ అభివృద్ధి చేయాలంటే ఆయా శాఖల అనుమతులు తప్పనిసరి కావడంతో ఈ క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అటవీ, దేవాదాయ, పర్యాటక శాఖలతో కూడిన కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేశారని తద్వారా పర్యాటకాభివృద్ధికి ఎలాంటి ఆటంకాలు ఉండవన్నారు. అరకు సమీపంలోని టైడా ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు అటవీ శాఖతో సమస్య వస్తే ఉప ముఖ్యమంత్రి,అటవీ శాఖామాత్యులు పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లగా సబ్ కమిటీలో చర్చించి సంబంధిత ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు క్లియరెన్స్ ఇప్పించారన్నారు. ఈ క్రమంలో ప్రాజెక్టును పట్టాలెక్కించామన్నారు.

### పర్యాటకుల భద్రతే మా ప్రాధాన్యత: మంత్రి దుర్గేష్

గతంలో జరిగిన ఘటనల దృష్ట్యా పాపికొండల టూర్ విషయంలో భద్రతా ప్రమాణాల విషయంలో కఠిన చర్యలు తీసుకున్నామని మంత్రి తెలిపారు. పాపికొండలు యాత్రను మరింత మెరుగుపర్చనున్నా మన్నారు. పర్యాటకుల భద్రత తమ తొలి ప్రాధాన్యమన్నారు..

### ప్రపంచవ్యాప్తంగా టూరిజం కాన్ క్లేవ్‌లు ఏర్పాటుకు సన్నాహాలు

రాష్ట్రంలోనే కాదు దేశవ్యాప్తంగా టూరిజం కాన్ క్లేవ్ లు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. ఇప్పటికే విజయవాడలోని నోవాటెల్ హెూటల్‌లో గతేడాది ఆంధ్రప్రదేశ్, వియత్నాం టూరిజం కాన్ క్లేవ్ జరిగిందని, మలేషియా, కెనాడా దేశాల నుండి ఇన్వెస్టర్లు వచ్చారని గుర్తుచేశారు..



రాబోయే రోజుల్లో ఏపీ టూరిజం శాఖతో సమన్వయం చేసుకొని ప్రాజెక్టులు చేపట్టాలని ఆసక్తిగా ఉన్నారన్నారు. ఇతర దేశాల్లో కూడా టూరిజం కాన్ క్లేవ్ లు నిర్వహించి రాష్ట్ర పర్యాటక వృద్ధికి పెట్టుబడులు తెచ్చేందుకు కృషి చేస్తామన్నారు. రాబోయే 5 ఏళ్ల కాలంలో పర్యాటక రంగంలో ఏపీని అగ్రగ్రామిగా నిలబెట్టి తీరుతామన్నారు.

### పర్యాటక రాజధానిగా అమరావతి

అమరావతి రాజధాని ప్రాంతంలో రివర్ ఫ్రంట్ ను పర్యాటక అభివృద్ధికి కేటాయించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సుముఖత వ్యక్తం చేశారని, ఇందుకు సీఎంకు మంత్రి దుర్గేష్ ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అమరావతిలో రూ.500 కోట్లతో భారీ పర్యాటక ప్రాజెక్టుకు శ్రీకారం చుడతామన్నారు.

రాష్ట్రంలో టెంపుల్ టూరిజం మాత్రమే అధికంగా ఉందని త్వరలోనే అడ్వెంచర్, ఎకో, వెల్ నెస్, హెరిటేజ్, రిలీజియస్, అగ్రి, మెడికల్, క్రూయిజ్, బీచ్, టెంట్ టూరిజంలను వృద్ధి చేసేలా టూరిజం సర్క్యూట్ లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. గ్రామాల్లో పురాతన మండువా లోగిళ్లను అద్దెకు తీసుకుని పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేసి రిలీజియస్ టూరిజం దిశగా అడుగులు వేస్తామన్నారు.

### సింగిల్ విండో విధానంలో పర్యాటక ప్రాజెక్టులకు అనుమతులు

ఇన్వెస్టర్ల ఆసక్తిని తెలుసుకొని ఆ దిశగా కూడా ముందుకు వెళ్లేందుకు ప్రభుత్వం సుముఖంగా ఉందని మంత్రి దుర్గేష్ తెలిపారు. అనుమతులు సైతం సింగిల్ విండో విధానంలో త్వరితగతిన ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

### అఖండ గోదావరి ప్రాజెక్టుకు త్వరలోనే టెండర్లు

కేంద్ర ప్రభుత్వ శాస్కి స్కీమ్ ద్వారా మంజూరైన రూ. 177 కోట్లతో అఖండగోదావరి, గండికోటలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. అందులో భాగంగా పర్యాటక కేంద్రమైన రాజమహేంద్రరంలో రూ.98 కోట్లతో అఖండ గోదావరి ప్రాజెక్టును చేపట్టామన్నారు. రెండు మూడు రోజుల్లో టెండర్లు పిలిచి పనులు పట్టాలెక్కిస్తామన్నారు. అందులో భాగంగా పూర్తిగా అధ్యాత్మిక వాతావరణం తలపించేలా పుష్కర్ ఘాట్‌ను అధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు.. నిడదవోలు కెనాల్‌ను ఆధునికీకరించి ఒకవైపు రెస్టారెంట్లు, మరోవైపు రిసార్ట్స్ లతో అభివృద్ధి చేస్తామన్నారు. అదే విధంగా ప్రఖ్యాతిగాంచిన కోట సత్తెమ్మ ఆలయాన్ని ఆధునికీకరించి వసతి సౌకర్యాలు పెంచి మౌలిక వసతులు కల్పిస్తామన్నారు.

ప్రధానంగా ప్రతిష్ఠాత్మక హేవలాక్ వంతెనను ఆధునికీకరిస్తాం..2.7 కి.మీ వంతెనపై ఒక్కొక్కటి 48 మీటర్ల విస్తీర్ణంలో 57 స్పాన్ లకు గానూ 18 స్పాన్స్ పై పర్యాటక కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు. అన్ని ఘాట్లను కలిపేలా బోటింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. కడియం నర్సరీని మరింత అభివృద్ధి చేయనున్నా మన్నారు.పర్యాటకులకు మధురాను భూతిని కల్పించేందుకు థీమాటిక్ జోన్‌లు, వాటర్ స్పోర్ట్స్‌లు, క్యాస్కేడింగ్ ఫౌంటెన్ డిజైన్లు, లైట్ అండ్ సౌండ్ షోలు, జలపాతాలు, గాజు వంతెనలు, ట్రెజర్ హంట్స్, వీడియో గేమ్స్, ఇంటరాక్టివ్ ఫన్, గేమింగ్ జోన్‌లు ఏర్పాటుచేస్తామన్నారు. అంతేగాక ప్లానిటోరియం స్పేస్ థీమ్, క్రాఫ్ట్ బజారులు, హ్యాంగింగ్ గార్డెన్ లు, హాలో గ్రామ్ జూ, ఏఐ టెక్నాలజీతో టైమ్ ట్రావెల్, రైల్ మ్యూజియం, ఆక్వేరియం టన్నెల్, బఫర్ స్పేస్ లు, టాయ్ ట్రైన్ ఏర్పాటు చేయనున్నామన్నారు. బ్రిడ్జిలంక ఐల్యాండ్ లో ఈవెంట్ స్పేస్ లు ఏర్పాటు చేసి తపోవనం పేరుతో అభివృద్ధి చేస్తామన్నారు.

### చారిత్రక ప్రాశస్త్యం దెబ్బతినకుండా గండికోట అభివృద్ధి

చరిత్రాత్మకమైన గండికోటను అద్భుత రీతిలో తీర్చిదిద్దనున్నామన్నారు. చారిత్రక ప్రాశస్త్యం కోల్పోకుండా గండికోటను పూర్తిగా ఆధునికీకరించి, వసతి కల్పనతో పాటు సహజ ప్రకృతి సౌందర్యాలను తిలకించే విధంగా ఏర్పాట్లు చేయనున్నామన్నారు. టెండర్లు ఇప్పటికే పిలిచామన్నారు. అదే విదంగా కేంద్ర ప్రభుత్వ ఆమోదంతో రూ. 100 కోట్లతో సూర్యలంక బీచ్‌ను మరింత సుందరంగా అభివృద్ధి చేయనున్నామ న్నారు. ఇప్పటికే డీపీఆర్‌లు కేంద్రానికి పంపించామన్నారు. అన్నవరంలో రూ.25 కోట్లతో ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరై టెండర్లు పిలవడం జరిగిందన్నారు. అహెూబిలం, నాగార్జున సాగర్ దగ్గర ఒక్కొక్కటి రూ.25 కోట్లకు ప్రతిపాదనలు పంపించామన్నారు.

స్వదేశీ దర్శన్ 2 క్రింద ఈ ప్రాజెక్టులకు డీపీఆర్ లు పంపించామని కేంద్రం వెంటనే ఆమోదం తెలిపిందని గుర్తుచేశారు. అనంతరం కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ను ఢిల్లీలో ఒకసారి కలిశానని, బెంగుళూరులో జరిగిన కాన్ క్లేవ్ లో మళ్లీ కలిసి ఏపీ ప్రాజెక్టులను ఆయన దృష్టికి తీసుకెళ్లానని అన్నారు. ఆయన సంపూర్ణ సహకారంతో, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సాన్నిహిత్యంతో అఖండ గోదావరి, గండికోట ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేశారన్నారు.

### పరిశ్రమకు ఇచ్చే రాయితీలన్నీ పర్యాటకానికి కూడా వర్తింపు

టూరిజంకు పరిశ్రమ హెూదా కల్పించడం, జీఎస్టీ, విద్యుత్ ఛార్జీలు తదితర పరిశ్రమలకు ఇచ్చే అన్ని రాయితీలు ఇస్తుండటంతో వందల సంఖ్యలో పర్యాటక పెట్టుబడిదారులు ముందుకు వస్తున్నారన్నారు. నూతన పర్యాటక పాలసీ 2025 -29 తీసుకువచ్చామని తద్వారా పర్యాటక కేంద్రాలను యాంకర్ హబ్ లుగా మార్చాలన్నది ప్రభుత్వ ఉద్దేశమన్నారు. ఒక రోజు కోసం వచ్చే పర్యాటకులు కనీసం 3 -5 రోజులు పర్యాటక ప్రాంతంలో గడిపేలా తద్వారా ఆదాయం వచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు.

### పర్యాటకాభివృద్ధిని పట్టాలెక్కిస్తున్న కూటమి ప్రభుత్వం

గడిచిన ఐదు ఏళ్లలో కుంటుపడిన పర్యాటకాభివృద్ధిని కూటమి ప్రభుత్వం పట్టాలెక్కిస్తుందని మంత్రి దుర్గేష్ తెలిపారు. పర్యాటక శాఖ మంత్రిగా శాఖతో సమన్వయం చేసుకుంటూ పర్యాటకాన్ని పరుగులు పెట్టించేందుకు శాయశక్తుల కృషి చేస్తున్నానన్నారు. పర్యాటక అభివృద్ధి విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 27, జనవరి 2025 ||



## శ్రమిద్దాం.. మన ఐక్యతను మరోసారి చాటుదాం

- ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌ను గెలిపించుకుందాం.
- మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి సత్యం, ఎమ్మెల్సీ వేపాడ పిలుపు



రామచంద్రపురం: రానున్న ఉమ్మడి తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి బలపరిచిన అభ్యర్థిగా పోటీ చేసిన పేరాబత్తుల రాజశేఖర్ కు అఖండ విజయం చేకూర్చేందుకు ప్రతి ఒక్కరూ పూర్తిస్థాయిలో కృషి చేయాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం పిలుపునిచ్చారు.

ఆదివారం రామచంద్రపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు ఆధ్వర్యంలో జరిగిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యావంతులైన గ్రాడ్యుయేట్లు, టీచర్లు అన్ని వర్గాల వారు సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి సంపూర్ణ విజయం అందించారని, అదే వరవడితో కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎంపవన్ కళ్యాణ్, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా పయనిస్తుంది అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి అత్యంత ప్రాముఖ్యతనిస్తూ పాలన సాగిస్తున్నారన్నారు.

కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ మాట్లాడుతూ తన విజయానికి మద్దతుగా 12 ఉద్యోగ,ఉపాధ్యాయ, అధ్యాపక, కార్మిక సంఘాలు నిలిచాయని వారికి కృతజ్ఞతలు తెలిపారు. తనకు సంపూర్ణ మద్దతు ఇచ్చిన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, కూటమి సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఎన్డీఏ కూటమి పార్టీ శ్రేణులకు పేరాబత్తుల రాజశేఖర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు ప్రభుత్వ సాయం

- ఆస్పత్రిలోని క్షతగాత్రులను పరామర్శించిన మంత్రి నాదెండ్ల



గుంటూరు, మహానాడు: గ్యాస్ సిలెండర్ పేలిన ఘటనలో కాలిన గాయాలతో స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో చేరిన క్షతగాత్రులకు మెరుగైన వైద్య సహాయం అందిస్తున్నట్టు రాష్ట్ర పౌర సరఫరాలు, వినియోగ దారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ప్రభుత్వ సమగ్ర వైద్యశాలలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను మంత్రి ఆదివారం పరామర్శించారు. ముందుగా ఐసీయులో చికిత్స పొందుతున్న వారిని, జనరల్ వార్డులో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు.

అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. శుక్రవారం రాత్రి ఏలూరు జిల్లా మందవల్లి మండలం శోభనాద్రిపురం గ్రామంలో ప్రమాదవశాత్తో జరిగిన అగ్నిప్రమాదంలో 14 మంది గాయపడగా , అందులో ఏడుగురిని మెరుగైన వైద్య సేవలు అందించడానికి గుంటూరు జీజీహెచ్ కు తీసుకువచ్చారన్నారు. దురదృష్టవశాత్తుతో ఆదివారం ఉదయం మూడేళ్ళ బాలుడు మృతి చెందాడని తెలిపారు.

80 శాతం కాలిన గాయాలతో ఐసియులో చికిత్స పొందుతున్న ఇద్దరి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని, మిగిలిన నలుగురికి 50 నుండి 60 శాతం కాలిన గాయాలు అయ్యాయన్నారు. వీరి కుటుంబాలను పరామర్శించి పరిస్థితిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నష్టపరిహారం అందిస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె.శ్రీనివాస రావు, డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మి, జీజీహెచ్ సూపరెంటెండెంట్ డాక్టర్ ఎస్.ఎస్.వి.రమణ, గుంటూరు జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు గాదే వేంకటేశ్వర రావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



**విశాఖపట్నం బిజెపి పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు పరశురామ రాజు ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవం ఘనంగా జరిగింది. ఉత్తర నియోజకవర్గం శాసన సభ్యుడు, ఫ్లోర్ లీడర్ పి.విష్ణుకుమార్ రాజు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, సురేంద్ర మోహన్, నాగేంద్ర, సుహాసిని ఆనంద్ , దిలీప్ వర్మ, బిజెపి జిల్లా మండల, వార్డు అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు.**






## టీడీపీ సెంట్రల్ ఆఫీసులో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవం

మంగళగిరి, మహానాడు: భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 ఏళ్ళు పూర్తి చేసుకుని 76 వ ఏటా అడుగుపెట్టిన సందర్భంగా టీడీపీ కేంద్ర కార్యాలయంలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తో పాటు పెద్ద ఎత్తున నేతలు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. ఎందరో త్యాగమూర్తుల ఫలితమే నేడు భారత ప్రజలు స్వేచ్ఛా వాయులు పీలుస్తున్నారని.. అంబేద్కర్ కలలను నిజం చేసేందుకు అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేసేందుకు చంద్రబాబు నిరంతరం పని చేస్తున్నారని పేర్కొన్నారు. పేద బడుగు బలహీన వర్గాలకు పెద్ద పీట వేసి అసమానతలు రూపు మాపి అన్ని రంగాల్లో వారు అభివృద్ధి చెందేలా నాడు బాబాసాహెబ్ రాజ్యంగాన్ని రూపొందిస్తే.. గత పాలకులు దాన్ని పూర్తిగా విస్మరించి సొంత రాజ్యంగంతో బడుగు బలహీన వర్గాలను, పేదలను పాతాళంలోకి తొక్కి వారి అభివృద్ధిని అంధకారంలోకి నెట్టారని మండిపడ్డారు. నేడు రాజ్యంగా శిల్పి







అందరికీ సమాన హక్కులు కల్పించేలా భారత రాజ్యాంగాన్ని రూపొందించారని తెలిపారు.

భారతీయులందరూ రాజ్యాంగాన్ని గౌరవించాలని సూచించారు. ఏపీలో కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువ నేత లోకేష్ బాబులు రాజ్యంగ పరిరక్షణతో పాటు ప్రజల హక్కులను కాపాడుతూ.. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రాన్ని అభివృద్ధిలో శిఖరాగ్రాన నిలిపడమే లక్ష్యంగా.. దేశానికే బలమైన శక్తిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు.

గత ప్రభుత్వంలో రాజారెడ్డి రాజ్యంగం నడిచిందని.. నేడు కూటమి ప్రభుత్వంలో అంబేద్కర్ రాజ్యంగం నడుస్తోందన్నారు. సంకల్పాన్ని నేరవేర్చడమే లక్ష్యంగా చంద్రబాబు పనిచేస్తున్నారని నేతలు కొనియాడారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు అశోక్ బాబు, జంగా కృష్ణమూర్తి, టీడీపీ సీనియర్ నాయకులు ఏవీ. రమణ, బ్రాహ్మణ సాధికార సమితి కన్వినర్ బుచ్చిరాంప్రసాద్, అధికార ప్రతినిధి పాతర్ల రమేష్, నాదెండ్ల బ్రహ్మం చౌదరి, రిసెప్షన్ కమిటీ సభ్యులు పర్చూరి కృష్ణ, హాజీ హసన్ బాషా, నేతలు దేవినేని శంకర్ నాయుడు, కనకాచారి, దామోదర్, చెన్నుపాటి గాంధీ, మైనార్టీ కార్యదర్శి మహ్మద్ నూర్, డాక్టర్ సోయబ్ మీడియా కో ఆర్డినేటర్ ధారపనేని నరేంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కసారి చూసినంత మాత్రాన తరించిపోయే సేవ.. శ్రీవారి శుక్రవారాభిషేకం



శ్రీ వేంకటేశ్వర స్వామి వారి మూలవిరాట్టుకి ప్రతి శుక్రవారం తెల్లవారుజామున 5:00 గంటలకు జరిగే అభిషేకమే శుక్రవారాభిషేకం.

1. పునుగు
2. కస్తూరి
3. జవ్వాది మున్నగు

సుగంధ పరిమళ ద్రవ్యాలతో ఆకాశగంగా తీర్థంతో సుమారు ఒక గంట పాటు అభిషేకం జరుగుతుంది.తిరుమలలోని మూలవిరాట్టుకు నిత్యభిషేకం లేదు.

నిత్యాభిషేకం భోగశ్రీనివాసమూర్తికి కే మూలవిరాట్టుకి శుక్రవారం మాత్రం అభిషేకం.

ప్రాతఃకాల ఆరాధన పూర్తికాగానే అభిషేకం సంకల్పం జరుగుతుంది. అస్తోత్తర శతానామఅర్చన జరుగుతుంది. ఆపై ఊర్ధ్వపుండ్రంలోని అరభాగం కుడా తగ్గించి సుక్ష్మంగా ఊర్ధ్వ పుండ్రాన్ని మాత్రం దర్సనియ మాత్రంగా ఉంచుతారు.

వస్త్రాన్ని,ఉత్తరేయాన్ని తొలగించి స్నానకౌపీనం కడతారు.

ఈ సమయంలో శ్రీవారి సన్నిధానంలో రెండు వెండి గంగాళలలో గోక్షిరాన్ని,రెండు వెండి గంగాళాలలో బంగారుబావి శుద్దోదకాన్ని సిద్దపరుస్తారు.

ఆ తరువాత జియ్యంగార్ర్లు, అధికార్లు, ఏకాంగులు, పరిచారకులు, ఆచార్య పురుషులు , వైస్తవస్వాములు, పరిమళంఅరకు వెళ్ళతారు. జియ్యంగార్లు పచ్చ కర్పూరం,కస్తూరి ఉన్న రజత పాత్రను అధికారులు కుంకుమ పువ్వుతో తయారు చేసిన నలుగు బిళ్ళలు,చందన బిళ్ళలు,పసుపు కలిపి ఉన్న రజత పాత్రలను, పరిచారకులు పరిమళం ఉన్న రజత పాత్రలను స్వీకరిస్తారు.

ఈ సేవకు డబ్బు కట్టినవారు,ఈ సేవకు అనుగుణంగా గంబురా (పచ్చకర్పూరం) పాత్రలను, జాఫ్ర(కుంకుమ) పాత్రలను,కొందరు పునుగు పాత్రలను , కొందరు కస్తూరి పాత్రలను తీసుకొని విమాన ప్రదక్షణం చేసి బంగారు వాకిలి చేరుకొంటారు.

అభిషేక ద్రవ్యాలను శ్రీవారికి సమర్పిస్తారు, ఆపై అభిషేకం మొదలవ్తుంది. అర్చకుడు అభిషేకానికి అనువుయిన పీఠం మీద నిలబడి జియ్యంగార్ అందించిన ఆకాశగంగా జలంతో నిండిన సువర్ణ శంఖం తీసుకోని పురుష సూక్తంతో అభిషేకం కొనసాగిస్తాడు.

అభిషేకానంతరం వరకు పంచ సూక్తాల పంచోపనిషత్తుల పఠనం కొనసాగుతుంటుంది, సువర్ణ శంఖాభిషేకం పూర్తి అయ్యాక క్షీరాభిషేకం మొదలవ్తుంది. శ్రీవారి వైకుంఠహస్తం నుండి జాలువారే క్షీరాన్ని సంగ్రహిస్తారు,

ఆపై శుద్దోదకాభిషేకం సాగుతుంది, కేసరి బిళ్ళలు, చందన బిళ్ళలను శ్రీవారి శ్రీహస్తానికి సమర్పిస్తారు.

ఆ తరువాత కార్యక్రమం ఉద్వఅర్తనం పరిమళ పాత్రలలోని పరిమళాన్ని ఆపాద కిరీటం పూసి నలగిడి శుద్దోదకాభిషేకం ప్రారంబిస్తారు. వైకుంఠహస్తం నుండి జాలువారే అభిషేకోదకాన్ని సంగ్రహించి భక్తులకు వినియోగిస్తారు. తదనంతరం శ్రీలక్ష్మి హరిద్రాభిషేకం శ్రీవారి వక్షఃస్టలంలోని అమ్మవారికి ఈ అభిషేకం జరుగుతుంది.

తదనంతరం శుద్దోదకాభిషేకం, 108 కలశాల జలంతో అభిషేకం పూర్తిచేస్తారు.

అప్పుడు తెరలో మూల విరాట్టు శరీరంపై తడి లేకుండా తుడిచి, శ్రీవారికిరీటానికి పొడి వస్త్రం చుట్టి 24 మూరల పొడవుగల సరిగ పట్టంచు దోవతిని,12 మూరల ఉత్తరియాన్ని అందంగా తొడగి ఆపై ఊర్ధ్వ పుండ్రాన్ని తీరుస్తారు. పచ్చకర్పూర హారతి జరుగుతుండగా తెరను తీస్తారు...

శుక్రవార అభిషేక అనంతరం మిల మిల మెరిసిపోతున్న శ్రీవారిని చూసి భక్తులు పరవశించి పునీతులవుతారు.

అభిషేకప్రియ గోవిందా
లక్ష్మీవల్లభ గోవిందా

## హాస్టల్ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే విధుల నుంచి తొలగిస్తా

- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



అమరావతి: సత్యసాయి జిల్లా సీకే పల్లి బీసీ హాస్టల్ లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందని ఘటనపై రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖమంత్రి సవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. మంత్రి ఆదేశాలతో బీసీ సంక్షేమశాఖాధికారులు భోజనం సదుపాయం కల్పించారు. హెచ్ డబ్ల్యూవోపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. ఈ మేరకు ఆదివారం మంత్రి సవిత కలెక్టర్ తోనూ. బీసీ సంక్షేమ శాఖాధికారులతోనూ ఫోన్లో మాట్లాడారు.

సీకేపల్లి బాలుర హాస్టల్‌లో మధ్యాహ్న భోజనం ఎందుకు సమకూర్చ లేదని మంత్రి ఆరా తీశారు. హాస్టల్ విద్యార్థుల పట్ల నిర్లక్ష్య ధోరణి సరికాదని మండిపడ్డారు. తక్షణమే విద్యార్థులకు భోజనం సదుపాయం కల్పించాలని, రాత్రికి కూడా ఎటువంటి లోటూ రానివ్వొద్దని స్పష్టం చేశారు. విద్యార్థులను ఆకలితో బాధపడేలా చేసిన సీకే పల్లి బీసీ బాలుర హాస్టల్ హెచ్ డబ్ల్యూవో నారాయణ స్వామిని తక్షణమే విధుల నుంచి తొలగించాలని ఫోన్లో కలెక్టర్ ను మంత్రి సవిత ఆదేశించారు.

మంత్రి ఆదేశాలతో బీసీ సంక్షేమ శాఖాధికారులు భోజనం సదు పాయం కల్పించారు. హెచ్ డబ్ల్యూవోను విధుల నుంచి తొలగిస్తూ కలెక్టర్ టీఎస్ చేతన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఘటనకు సంబంధించి విచారణ చేపట్టి వివరాలు అందివ్వాలన్నారు. అధికారులపై నమ్మకంతో విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను హాస్టళ్లలో చేర్పిస్తున్నారని, వారిని కంటికి రెప్పలా కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని మంత్రి స్పష్టం చేశారు.

హాస్టల్ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే, సహించేది లేదని, అవసరమైతే అటువంటి హెచ్ డబ్ల్యూవోలను, ఇతర సిబ్బందిని విధుల నుంచి తొలగిస్తామని మంత్రి సవిత హెచ్చరించారు.

## కష్టపడేగుణం..శెట్టి బలిజయుల నైజం

- గోదావరి జిల్లాల నుంచి దేశ నలుమూలల వరకు విస్తరించి స్ఫూర్తిని చాటారు
- మానవీయ విలువలతో బలిజీయుల జీవితం ఆదర్శవంతనీయం
- ముంబైలో జరిగిన శెట్టిబలిజ సమాజం ఆత్మీయ సమావేశంలో ఏపీ కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఉద్బోధ
- దేశనలుమూలలకు చాటిన శెట్టి బలిజయుల ఖ్యాతి
- మీ అందరిని కలుసుకోవడం చాలా సంతోషం
- మంత్రి వాసంశెట్టి సుభాష్





ముంబై: మానవతా విలువలతో మొదటనుంచి కష్టపడే గుణం కలిగిన శెట్టిబలిజ సామాజిక వర్గాల జీవన విధానాలు దేశంలో ఆదర్శమని ఏపీ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు గణతంత్ర దినోత్సవం రోజున ముంబైలోని శెట్టిబలిజ ఆత్మీయ సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ముందుగా జాతీయ జెండాను ఎగురవేసి అనంతరం అక్కడివారిని మంత్రి ఆత్మీయంగా పలకరించారు.



శెట్టిబలిజ సామాజిక వర్గానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని మంత్రి వాసంశెట్టి సుభాష్ హామీ ఇచ్చారు. కుల వృత్తులు, విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో సామాజిక వర్గానికి అందాల్సిన ఫలాలను అందిస్తామని మంత్రి చెప్పారు. మహిళలకు అన్ని రంగాలలో పెద్దపెట వేసేలా తమ వంతు కచ్చితంగా కృషి చేస్తామన్నారు.కష్టపడే నైజాన్ని కలిగి అంచలంచెలుగా ఎదుగుతూ గోదావరి జిల్లాల నుంచి దేశ నలుమూలల వరకు శెట్టిబలిజలు విస్తరించి సామాజిక వర్గ ఖ్యాతిని చాటి చెప్పడం అభినందనీయమన్నారు.

కష్టపడే నైజం, విలువలతో కూడిన జీవనం ద్వారానే మనిషి ఏ స్థాయికి అయిన వెళ్లగలరని ముంబైలో జీవిస్తున్న మీ అందరూ ద్వారా నిరూపించారని.. మంత్రి వారితో చెప్పారు. ముంబైలో శెట్టిబలిజ సమాజ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొనడం తనకెంతో సంతోషంగా ఉందని మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు.



గణతంత్ర వేడుకలను మీ మధ్య జరుపుకోవడం తన జీవితంలో మంచి అనుభూతిగా మిగిలిపోతాయని మంత్రి చెప్పారు. తనపై చూపిన అభిమానం తను ఎప్పటికీ మర్చిపోను అని మంత్రి వాసం శెట్టి సుభాష్ ఆత్మీయ సమావేశంలో శెట్టిబలిజ ప్రజలతో చెప్పారు. ఈ కార్యక్రమంలో శెట్టిబలిజ నాయకులు, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ పాల్గొన్నారు.

## బాలకృష్ణకు పద్మభూషణ్ అవార్డు సముచితం

- మంత్రి వాసంశెట్టి సుభాష్



మంగళగిరి,మహానాడు

బాలయ్యబాబు అన్‌స్టాపబుల్! హిందూపురం ఎమ్మెల్యేగా ప్రజాసేవ, కలల పట్ల బాలకృష్ణ కున్న మక్కువ, సంస్కృతి పట్ల ఉన్న ప్రేమే పద్మ భూషణ్ అవార్డు గౌరవం దక్కింది. నందమూరి బాలకృష్ణ గారికి నా అభినందనలు. చరిత్ర సృష్టించాలన్నా.. చరిత్ర తిరగరాయాలన్నా అది బాలయ్యబాబు కే సాధ్యం. 50 ఇయర్స్ ఇన్ ఇండస్ట్రీ. సినిమా, సేవా కార్యక్రమాలు, టెలివిజన్ షోస్, పాలిటిక్స్ ఎందులోనైనా నంబర్ 1 మన బాలయ్య బాబు. హీరోలకి ఫ్యాన్స్ ఉంటారు. కానీ మన బాలయ్య కు డై హార్డ్ ఫ్యాన్స్ ఉంటారు.

1974లో తాతమ్మ కలతో మొదలైన సినీ ప్రయాణం డాకు మహారాజ్ వరకూ కొనసాగుతూనే ఉంది. అందరికీ ఏజ్ పెరుగుతుంది కానీ బాలయ్యాబాబుకు క్రేజ్ పెరుగుతుంది. ఇప్పటికి 109 సినిమాల్లో హీరోగా చేశారు. అందులో 100 రోజులు కాదు 1000 రోజులు ఆడిన సినిమాలు ఉన్నాయి. ఎవరైనా ఒక జానర్ లో సక్సెస్ అవుతారు. కానీ అన్ని జానర్స్ లో సినిమాలు తీసి తనదైన ముద్ర వేసిన కథానాయకుడు మన బాలయ్య.

పౌరాణికం, జానపదం, చారిత్రకం, ఆధ్యాత్మికం, సోషియో ఫాంటసీ, బయోపిక్, సైన్స్ ఫిక్షన్.. ఇలా పాత్ర ఏదైనా బాలయ్య కే సాధ్యం. గౌతమీ పుత్రశాతకర్ణిగా మీసం మెలేసినా బాలయ్యే.... అఖండగా గర్జించినా బాలయ్యే. ఆయన నిర్మాతల హీరో, దర్శకుల హీరో, అభిమానుల హీరో. తన సినిమానే కాదు... సినిమా పరిశ్రమ కూడా బాగుండాలి అని భావించే నిజమైన హీరో. పద్మ భూషణ్ అవార్డుతో మన బాలయ్యాబాబు మరో మెట్టు ఎక్కారు. బాలకృష్ణతో పాటు అవార్డులు అందుకుంటున్న ప్రముఖులందరికీ నా అభినందనలు తెలియజేస్తూ.. రాష్ట్ర ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
5
డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 27, జనవరి 2025

## ఓపెన్ యూనివర్సిటీలకు ఫీజు రీయింబర్స్‌మెంట్

- విద్యార్థులకు సీఎం రేవంత్ గుడ్ న్యూస్



**హైదరాబాద్:** గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా సీఎం రేవంత్ యూనివర్సిటీలకు వరాల జల్లులు కురిపించారు. ఓపెన్ యూనివర్సిటీ విద్యార్థులకు ఫీజ్ రీయింబర్స్‌మెంట్ అమలు చేయనున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా ప్రొఫెసర్ల ఏజ్ లిమిట్ ను 60 నుంచి 65కు పెంచే యోచనలో ఉన్నట్లు తెలిపారు. రిటైర్డ్ అయిన ప్రొఫెసర్ల సేవలు యూనివర్సిటీలకు అవసరమని, అందుకోసం ఏజ్ లిమిట్ పెంచనున్నట్లు తెలిపారు.

హైదరాబాద్‌లోని అంబేద్కర్ ఓపెన్ విశ్వవిద్యాలయంలో గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న సీఎం.. యూనివర్సిటీలను సమాజానికి కావాల్సిన నాయకత్వాన్ని తయారు చేసే వేదికలుగా తయారు చేస్తామని అన్నారు. ఓపెన్ యూనివర్సిటీ విద్యార్థులకు ఫీజ్ రీయింబర్స్ మెంట్ అమలు చేస్తామని, రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని, చీఫ్ సెక్రెటరీకి ఆదేశాలు వేదిక మీది నుంచి జారీ చేస్తున్నట్లు తెలిపారు.



## దిల్లీలో ఘనంగా గణతంత్ర వేడుకలు

- జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

**దిల్లీ:** గణతంత్ర వేడుకల సందర్భంగా దిల్లీ లోని కర్తవ్య పథ్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము జాతీయ జెండాను ఆవిష్కరించారు.. సైనిక బలగాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. త్రివిధ దళాలు సంయుక్తంగా ఒక శకటాన్ని తీసుకు రావడం ఈసారి ప్రత్యేకత.

వేడుకల్లో ప్రధాని నరేంద్ర మోదీ, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, కేంద్ర మంత్రులు తదితరులు పాల్గొన్నారు.'స్వర్ణిమ్ భారత్, విరాసత్ ఔర్ వికాస్' అనే ఇతివృత్తంతో ఈసారి కవాతులో పాల్గొనే శకటాలకు రూపకల్పన చేశారు. బ్రహ్మోస్, ఆకాశ్ క్షిపణులు, పినాక మల్టీ బ్యారెల్ రాకెట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కర్తవ్య పథ్‌పై హెలికాప్టర్లు పూల వర్షం కురిపించాయి. రాష్ట్రపతి భవన్ నుంచి ఎర్ర కోట వరకు 9 కిలోమీటర్ల మేర రిపబ్లిక్ డే పరేడ్ ఏర్పాటు చేశారు. రాష్ట్రాలు, యూటీలు, కేంద్ర శాఖలకు చెందిన 31 శకటాలను ప్రదర్శించారు.



## ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఘనంగా గణతంత్ర వేడుకలు

**హైదరాబాద్:** ఉస్మానియా విశ్వవిద్యాలయం: 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఘనంగా జరిగాయి. చారిత్రక ఉస్మానియా విశ్వ విద్యాలయ ఆర్ట్స్ కళాశాల భవనంపై ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులు, ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించారు.

భారత రాజ్యాంగం స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాన్ని అందించాయని గుర్తు చేశారు. ప్రతిష్టాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపకులపతిగా గర్విస్తున్నానన్న ప్రొఫెసర్ కుమార్.... 76 ఏళ్ల భారత రాజ్యాంగ ప్రత్యేకతను నొక్కి చెప్పారు. సమాజానికి మేధో సంపత్తిని అందించాల్సిన బాధ్యత విశ్వవిద్యాలయాలపై



ఉందని... ఆ మేరకు విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులు సమాజంలోని సమస్యలకు పరిశోధనల ద్వారా పరిష్కారం చూపాలని పిలుపునిచ్చారు.

ఇందుకోసం ప్రతి ఒక్కరూ సమిష్టిగా పనిచేయాలని సూచించారు. రానున్న కాలంలో ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రతిష్టను నిలబెట్టుకునేందుకు అవసరమైన చర్యలు చేపట్టనున్నట్లు స్పష్టం చేశారు. న్యాక్, ఎన్ఐఆర్ఎఫ్, ఎన్.బి.ఎ గుర్తింపుల్లో ఉత్తమ ర్యాంకింగ్‌లను సాధించేందుకు కృషి చేస్తున్నామని వివరించారు.

మౌళిక వసతులను మెరుగుపరచటం, విద్యా నైపుణ్యాలను అందించటం ద్వారా ఆయా రంగాల్లో నాయకత్వాన్ని అందించే ప్రణాళికలు అమలు చేయనున్నట్లు తెలిపారు. సుందరమైన ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని పరిశుభ్రత, పచ్చదనం మెరుగుపరిచేందుకు సుస్థిర పద్దతులను అనుసరిస్తున్నామని అన్నారు.

## మతోన్మాదుల నుండి రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

- డొక్కా మాణిక్య వరప్రసాద్

**గుంటూరు, మహానాడు:** భారతదేశ రాజ్యాంగ పీఠికలో ఉన్న సోషలిస్ట్, లౌకిక పదాలను తొలగించాలని, మత రాజ్యాంగాని రూపొందించాలని, మతోన్మాదులు భావిస్తున్నారని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక లాడ్జ్ సెంటర్ లో గల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి తోపాటు సామాజిక ఉద్యమకారులతో కలిసి ఆదివారం పూల దండలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డొక్కా మాణిక్య వరప్రసాద్ ప్రసంగిస్తూ భిన్నత్వంలో ఏకత్వం గల భారతదేశంలో కుల, మత, వర్గ, ప్రాంతీయ విభేదాలకు అతీతంగా ఐక్యంగా జీవించాలని కోరారు. రాజ్యాంగ మౌలిక సూత్రాలను కాపాడుకోవాలని, వాటిని వ్యతిరేకించే శక్తులను అడ్డుకోవాలని రాజ్యాంగ నైతికతను కాపాడుకోవాలన్నారు.



ఈ కార్యక్రమంలో సామాజిక ఉద్యమకారుడు రాధా మధా, ఎస్.ఆర్.శంకరన్ ప్రజా సంక్షేమ అధ్యక్షుడు బత్తుల కోటేశ్వరరావు, మదర్ థెరిస్సా ఫౌండేషన్ అధ్యక్షుడు సముద్రాల కోటేశ్వరరావు, నేస్తం సహ వ్యవస్థాపకుడు టి.ధనుంజయ రెడ్డి, జై భీమ్ అధ్యక్షుడు నల్లపు నీలాంబర్, వి.సి.కె. పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జయసుధ, సీనియర్ జర్నలిస్ట్ విల్సన్, సామాజిక ఉద్యమకారులు మండాది సుబ్బారావు, సంకూరి రాజారావు, బీసీ నాయకుడు సురేష్, న్యాయవాది వీర మహీందర్, తదితరులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## అసెంబ్లీ సమావేశాలు ఏడాదిలో 75 రోజులైనా జరగాలి

- శాసన సభాపతి అయ్యన్నపాత్రుడు

**అమరావతి, మహానాడు:** ప్రజా సమస్యలపై లోతైన చర్చ జరగాలంటే అసెంబ్లీ సమావేశాలు ఏడాదిలో కనీసం 75 రోజుల పాటు జరగాల్సిన అవసరం ఉందని రాష్ట్ర శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు అభిప్రాయపడ్డారు. 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర అసెంబ్లీ భవనం వద్ద ఆదివారం జరిగిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తొలుత జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన తదుపరి మువన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ ముందుగా గతణంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

1950 జనవరి 26వ తేదీన రాజ్యాంగం అమలులోకి వచ్చి నేటికి 76 వసంతాలు పూర్తయ్యాయన్నారు. రాజ్యాంగం దేశ పౌరులు అందరికీ స్వేచ్ఛ, సమానత్వం, ఆత్మగౌరవం, ఓటు హక్కును కల్పించిందిందని ఓటు హక్కు ద్వారా మనకు మనమే ప్రజా ప్రభుత్వాన్ని ఎన్నుకునే అధికారాన్ని కూడా రాజ్యాంగం కల్పించిందన్నారు. అంతేగాక రాజ్యాంగ నిర్మాతల దూరదృష్టి వల్ల కాలానుగుణంగా ఎదురయ్యే ప్రతి బంధకాలను తొలగించుకునేందుకు రాజ్యాంగాన్ని మరింత బలోపేతం చేసుకునేందుకు రాజ్యాంగాన్ని సవరించుకునే వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. ఆ ప్రకారం ఇప్పటి వరకూ మన రాజ్యాంగాన్ని106 సార్లు సవరించుకున్నామని గుర్తు చేశారు. రాజ్యాంగం అమలులోకి వచ్చి ఇన్నాళ్ళయినా సమాజంలో పేదరికం, నిరక్షరాస్యత, అవినీతి, అసమానతలు, లింగవివక్షత, ఉగ్రవాదం, మతతత్వం, మాదక ద్రవ్యాల వాడకం, మహిళలపై హింస వంటి అనేక సవాళ్ళు నేడు మనముందు ఉన్నాయని, వాటిని ఏవిధంగా పరిష్కరించాలనే దానిపై కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా నడుచుకోవాలని హితవు పలికారు. అదే విధంగా ప్రభుత్వం అమలు చేసే అభివృద్ధి సంక్షేమ పథకాలను పేదలందరికీ చేరేలా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.



ప్రస్తుతం ఆందోళన కలిగిస్తున్న విషయం ఏమంటే రాను రాను చట్ట సభలు ముఖ్యంగా అసెంబ్లీ సమావేశాల పనిదినాలు తగ్గిపోవడం చూస్తుంటే ప్రజాస్వామ్యం బలహీనమౌతోందని అనిపిస్తోందని శాసన సభాపతి అయ్యన్నపాత్రుడు అభిప్రాయ పడ్డారు. ఈ దృష్ట్యా అసెంబ్లీ సమావేశాలు ఏడాదిలో కనీసం 75 రోజుల పాటు జరగాల్సిన అవసరం ఉందని తాను భావిస్తున్నట్టు తెలిపారు. 1983లో ఎన్టీఆర్ సీఎంగా ఉండగా బడ్జెట్ సమావేశాలే 45 రోజుల పాటు జరిగేవని కొన్ని సందర్భాల్లో అర్ధరాత్రి



వరకూ జరిగేవని గుర్తు చేశారు. ఈవిధంగా ఎక్కువ రోజులు చట్ట సభలు జరుపుకోగలిగితే ప్రజా సమస్యలపై మరింత లోతైన చర్చ జరిపి ప్రజలకు మరింత మేలు చేసేందుకు అవకాశం కలుగుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. సమాఖ్య స్ఫూర్తిని రాజ్యాంగ విలువలను కాపాడేందుకు రాజకీయ నేతలను ఒక తాటిపైకి తెచ్చిన వారు దివంగత ఎన్టీఆర్ అని గుర్తు చేశారు.

ప్రస్తుత 16వ శాసన సభకు 84 మంది కొత్తగా ఎంఎల్‌ఏలుగా ఎన్నికయ్యారని వారితో పాటు మిగతా శాసన సభ్యులకు సైతం శాసన సభ నియమాలు, పద్ధతులపై సభలో చర్చించే విధానం, వాదనలపై అవగాహన కల్పిచేందుకు త్వరలో శిక్షణా తరగతులు నిర్వహించాలని భావిస్తున్నట్టు అయ్యన్న పాత్రుడు వెల్లడించారు.

మాజీ ఉప రాష్ట్రపతి యం. వెంకయ్య నాయుడు, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా వంటి వారిని ఈశిక్షణా తరగతులకు ఆహ్వానించి చట్టసభల్లో సభ్యులు వ్యవహరించాల్సిన తీరుపై వంటి అనేక విషయాలపై శాసన సభ్యులకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోనున్నట్టు చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఉప సభాపతి కె.రఘురామ కృష్ణ రాజు, 20 సూత్రాల కార్యక్రమం చైర్ పర్సన్ లంకా దినకర్, మాదిగ కార్పొరేషన్ అధ్యక్షురాలు ఉండవల్లి శ్రీదేవి, అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ఎస్.ప్రసన్నకుమార్, అసెంబ్లీ ఉప కార్యదర్శి రాజ్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కాస్కో కేటీఆర్...

- నీ పార్టీ.. సంక్షేమ పథకాల ప్రవాహాల్లో కొట్టుకుపోవడం ఖాయం
- సంక్షేమ పథకాల మంజూరుకు ఈరోజు అంతం కాదు ఆరంభం మాత్రమే
- ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం చిన్న గోపతిలో ప్రజా పాలన నాలుగు పథకాల ప్రారంభ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**ఖమ్మం:** ఇందిరమ్మ ఇల్లు.. రేషన్ కార్డులు ఇతర సంక్షేమ పథకాల మంజూరుకు ఈరోజు అంతం కాదు ఆరంభం మాత్రమే . నువ్వు నీ పార్టీ సంక్షేమ పథకాల ప్రవాహాల్లో కొట్టుకుపోవడం ఖాయం... నువ్వు నీ పరివారం భ్రమల్లోనే బతకండి అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు విరుచుకుపడ్డారు. ఆదివారం ఆయన నాలుగు సంక్షేమ పథకాల ప్రారంభంలో భాగంగా ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం చినగోపతిలో ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించి లబ్ధిదారులకు శాంక్షన్ లెటర్స్ పంపిణీ చేశారు.

రాజ్యాంగం అమల్లోకి వచ్చిన పరమ పవిత్రమైన ఈరోజు రాష్ట్రంలోని అన్ని మండలాల్లో ఒక గ్రామంలో నూరు శాతం అందిస్తూ లాంచనంగా పథకాలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. నాలుగు సంక్షేమ పథకాలు వినబడడానికి చిన్నగా ఉండొచ్చు కానీ ఈ పథకాల అమలుకు ఏడాదికి 45 వేల కోట్లు భారం పడుతుంది. అయినా ప్రజలందరికీ మంచి చేయాలని పథకాల పంపిణీ మొదలుపెట్టాము అన్నారు.


రాష్ట్రంలో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు జరగకుండా చేయాలని టీఆర్ఎస్ పార్టీ కుట్రలు పన్నుతోంది.. నిధులు అందుబాటులో ఉన్న గత పది ఏళ్లపాటు మాలాగా టిఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. గత పాలకులు పది సంవత్సరాలు ప్రజల గురించి ఆలోచన చేస్తే మేము ఇంత పెద్ద సంఖ్యలో రేషన్ కార్డులు ఇవ్వాల్సి వచ్చేది కాదు అన్నారు.

భారత రాజ్యాంగాన్ని మారుస్తాం అంటూ కేసిఆర్ మాట్లాడితే తగుదునమ్మా అంటూ ఆయన కొడుకు.. దశాబ్ద కాలంగా అల్లాడిన పేద ప్రజలను పట్టించుకోకుండా.. ఒకే గ్రామంలోనే ఇస్తారా అంటూ మాట్లాడటం విడ్డూరంగా ఉంది అన్నారు. ప్రతి పథకాన్ని సంతృప్త స్థాయి(శాచ్యురేషన్ మోడ్)లో అమలు చేస్తాం అన్నారు.గత పది సంవత్సరాలు ప్రభుత్వాన్ని పాలకుల కోసమే వాడుకున్నారు.. ప్రజలను పట్టించుకోలేదు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా రాష్ట్ర క్యాబినెట్ మొత్తం సంపద సృష్టిస్తాం, పేద ప్రజలకు పంచుతాం అన్నారు.

గత పాలకులు నాలుగు గోడల మధ్య .. గడిల్లో కూర్చొని లబ్ధిదారులను ఖరారు చేశారు అని ఆరోపించారు. మేము మూడు రోజులు ప్రజల మధ్య గ్రామసభలు పెట్టి జాబితాలు ప్రకటించి... ఇంకా మిగిలిన వారు ఉంటే దరఖాస్తులు పెట్టుకోమని పిలుపు నిచ్చాం అన్నారు. ఇల్లు, రేషన్ కార్డులు రాకుండా సమాజానికి ద్రోహం చేసేవాళ్లు గ్రామసభలో గొడవలు చేయాలని ప్రయత్నం చేశారు. గ్రామసభల్లో అధికారులు ప్రకటించే పేర్లే చివరి జాబితా అని ప్రజలను రెచ్చగొట్టాలని టిఆర్ఎస్ నాయకులు చూశారు. వారి మాదిరిగానే కొద్దిమందికే పథకాలు ఇచ్చి చేతులు దులుపుకుంటామని అనుకున్నారన్నారు. కానీ ప్రజలు మా పిలుపును అర్థం చేసుకొని గ్రామసభల్లో లక్షల కొద్ది దరఖాస్తులు చేసుకున్నారు అని తెలిపారు.

లక్షల్లో దరఖాస్తులు వచ్చాయి. అన్నిటికీ ఒకేసారి ఇవ్వలేం.. 26న మొదలు పెడతామని చెప్పాము కాబట్టి ప్రతి గ్రామంలో లాంచనంగా ఈరోజు నాలుగు పథకాలు ప్రారంభించాము అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ ఇచ్చిన హామీ మేరకు ప్రజా ప్రభుత్వంలో మూడు నెలల వ్యవధిలోనే 22 వేల కోట్లు రైతు రుణమాఫీ కింద రైతుల ఖాతాల్లో జమ చేశాము. టిఆర్ఎస్ నాయకులు పది సంవత్సరాల్లో లక్ష రూపాయల రుణమాఫీ చేయలేకపోయారు అని ప్రశ్నించారు.

టిఆర్ఎస్ నాయకులు పాలకులకు మేలు చేయాలనుకున్నారు. వారు దోపిడీ చేశారు. మేం మాత్రం సంక్షేమ పథకాల రూపంలో ప్రజలకు పంచుతున్నాం అన్నారు. సీఎల్పీ నేతగా




ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు పాదయాత్ర చేసిన వ్యక్తిగా.. ఉప ముఖ్యమంత్రి హోదాలో ప్రతి నిమిషం ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా. ఈ ప్రభుత్వం ప్రజలకే అంకితం.. నిత్యం ప్రజలకు పనికి వచ్చే నిర్ణయాలే తీసుకుంటాం అని తెలిపారు. వ్యవసాయ యోగ్యమైన భూములు అన్నిటికీ షరతులు లేకుండా బరాబర్ లెక్క కట్టి సోమవారం ఉదయానికల్లా రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేస్తాం అన్నారు.

10 సంవత్సరాలుగా హాస్టల్ పిల్లలు తింటున్నారో లేదో టిఆర్ఎస్ పాలకులు పట్టించుకోలేదని విమర్శించారు. మేము అధికారంలోకి రాగానే సర్వే చేసి డైట్ చార్జీలు 40% కాస్మోటిక్ ఛార్జీలు 200% పెంచామని తెలిపారు. ప్రపంచంతో పోటీపడేలా ఒక్కో పాఠశాల 200 కోట్లతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ లకు త్వరలో టెండర్లు పిలవబోతున్నాం అన్నారు. ఏడాది కాలంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా 56వేల ఉద్యోగాలు భర్తీ చేశామని, ఐదు సంవత్సరాల్లో కోటి మంది డ్వాక్రా మహిళలను వడ్డీ లేని రుణాల ద్వారా కోటీశ్వరులుగా తీర్చిదిద్దుతామని అన్నారు.

డ్వాక్రా సంఘాల ద్వారా 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి స్వయం సహాయక సంఘాలు, విద్యుత్ శాఖ మధ్య ఒప్పందం కుదిరిందని తెలిపారు. సూక్ష్మ మధ్యతరః పరిశ్రమల ఏర్పాటుకు మహిళలకు ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు చేయాలని ఆలోచనతో ముందుకు పోతున్నట్టు తెలిపారు.

## స్వర్ణాంధ్ర స్ఫూర్తి పథంలో గణతంత్ర దినోత్సవ శకటాలు

### 18 శకటాలను నగర ప్రజలు తిలకించేందుకూ ప్రత్యేకంగా వీలుకల్పించిన ప్రభుత్వం

**విజయవాడ, మహానాడు:** 76వ భారత గణతంత్ర దినోత్సవం ఆదివారం విజయవాడ ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో ఘనంగా జరిగింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో రూపుదిద్దుకున్న అలంకృత శకటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. స్వర్ణాంధ్ర ఏ 2047 పది సూత్రాల ప్రగతి సోపానాల విజన్ డాక్యుమెంట్ స్ఫూర్తిగా తీసుకొని వివిధ శాఖలు రూపొందించిన శకటాలు ఆకట్టుకున్నాయి.

రాష్ట్ర సమగ్రాభివృద్ధి, సంక్షేమానికి సంబంధించి భవిష్యత్తు దార్శనికతపై ప్రభుత్వ చిత్తశుద్ధి, నిబద్ధతను ప్రతిబింబించేలా రూపొందిన శకటాలను నగర ప్రజలు తిలకించేందుకు వీలుగా వేడుకల అనంతరం ఇందిరాగాంధీ మునిసిపల్ మైదానం నుంచి బెంజ్ సర్కిల్, రామవరప్పాడు రింగ్, గుణదల, ఏలూరు రోడ్డు, కంట్రోల్ రూమ్, బందర్ రోడ్డు తదితర ప్రాంతాల మీదుగా శకటాల ప్రదర్శన నిర్వహించారు.

**గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రదర్శించిన18 శకటాలు**

1. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, ప్రణాళికా శాఖలు: పేదరికం లేని సమాజమే మన ప్రభుత్వం ఆశయం.
2. గృహ నిర్మాణ శాఖ: 2029 నాటికి అర్హులకు పక్కా ఇళ్లు అండ్ ఇంటి నివాస స్థలాలు.
3. పరిశ్రమలు: యాంప్లిఫైయింగ్ ఆంధ్రప్రదేశ్... న్యూ ఇంపెటస్... న్యూ ఎరా.
4. పర్యాటక శాఖ: పర్యాటక వారసత్వం, సంస్కృతి.
5. సమగ్ర శిక్ష, పాఠశాల విద్యా శాఖ: విద్యా వికసిత ఆంధ్ర.
6. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్: స్కిల్లింగ్ ఆంధ్రా.




7. ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం: కేన్సర్‌పై విజయం స్క్రీనింగ్ తోనే సాధ్యం.
8. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమం: కిశోరి వికాసం బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్.
9. జలవనరుల శాఖ: తెలుగు తల్లికి జల హారతి.
10. అటవీ శాఖ: నగర వనం... ఎకోటూరిజం.
11. రైతు సాధికార సంస్థ: వ్యవసాయ శాఖ... ప్రకృతి వ్యవసాయం.
12. మత్స్య శాఖ: మౌలిక వసతుల కల్పనతో ఆక్వాకల్చర్ లో అధిక ఉత్పత్తులు.
13. ఏపీ సీఆర్‌డీఏ: .మన అమరావతి.... ప్రజా రాజధాని అమరావతి నిర్మాణం
14. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి: పల్లె పండగ - పంచాయతీ వారోత్సవాలు.




15. ఇంధన శాఖ: పర్యావరణ సహిత విద్యుత్ వనరుల ఉత్పత్తి లక్ష్యం.
16. ఉద్యానవన శాఖ: డీప్ టెక్నాలజీస్ అనుసంధానంతో ఉద్యానవన ఆంధ్రప్రదేశ్.
17. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్: పర్యావరణ రక్షిత స్వచ్ఛాంధ్రప్రదేశ్.
18. రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ: సాంకేతికతో పాలనలో విప్లవాత్మక అడుగులు.

**తొలి మూడు స్థానాల్లో నిలిచిన శకటాలు**

1. నైపుణ్యం-మానవ వనరుల అభివృద్ధి (డిపార్టుమెంట్లు: హెచ్ఆర్‌డీ/నైపుణ్యాభివృద్ధిబీ ఆరోగ్యం, వైద్యం, కుటుంబ సంక్షేమంబీ మహిళా, శిశు సంక్షేమం).
2. నాణ్యమైన ఉత్పత్తులు, బ్రాండింగ్ (డిపార్ట్‌మెంట్: ఉద్యాన)
3. గ్లోబల్-బెస్ట్ లాజిస్టిక్స్ (డిపార్ట్‌మెంట్లు: సీఆర్‌డీఏ/ పుర పాలక, పట్టణాభివృద్ధిబీ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి)

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 27, జనవరి 2025 ||



# కర్తవ్యపథ్‌లో శకటం.. రాష్ట్రానికే గర్వకారణం..

- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు

అమరావతి, మహానాడు: గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఢిల్లీ కర్తవ్యపథ్‌లో ఏపీ శకటం ఏటికొప్పాక లక్కబొమ్మల్ని ప్రతిబింబించడం రాష్ట్రానికి గర్వకారణమని డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్, గ్రామీణా భివృద్ధి మంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. విజయవాడలో ఆదివారం జరిగిన గణతంత్ర వేడుకల్లో ఈ విషయంపై ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. అదేవిధంగా సోషల్ మీడియా ఎక్స్ లోనూ ట్వీట్ చేశారు. ఏటికొప్పాక బొమ్మల ప్రాచుర్యం కోసం రాష్ట్ర అతిథులకు ఇచ్చే జ్ఞాపికల్లో వాటిని భాగం చేశామని తెలిపారు. గతంలో ఈ బొమ్మల కళాకారులిద్దరు రాష్ట్రపతి అవార్డు అందుకున్నారని గుర్తు చేశారు. ఈ రోజు(జనవరి 26) ఏటికొప్పాక శకటం పరేడ్‌లో ప్రదర్శించడం కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అని పవన్ అన్నారు.



## సంజయ్.. ఎక్కువ మాట్లాడకు

- కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు మంత్రి పొన్నం వార్నింగ్



హైదరాబాద్: ఇందిరమ్మపై అవహేళనగా మాట్లాడితే ఊరుకునేది లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ వార్నింగ్ ఇచ్చారు. కేంద్రం వాటాతో నిర్మించిన ఇళ్లను 'ఇందిరమ్మ ఇళ్లు' గా ప్రజలకు పంపిణీ చేస్తే ఒక్క రూపాయి డబ్బులు ఇవ్వమని బండి సంజయ్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ వ్యాఖ్యలపై పొన్నం స్పందిస్తూ.. బండి సంజయ్ ఇంట్లో నుంచి డబ్బులు ఇవ్వడం లేదన్నారు. డబ్బులు ఎలా ఇవ్వరో మేము చూస్తామని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ప్రపంచంలోనే శక్తివంతమైన పాస్‌పోర్టు సింగపూర్‌దే

ప్రపంచంలోనే శక్తివంతమైన పాస్‌పోర్టు జాబితాను హెన్లీ పాస్‌పోర్ట్ ఇండెక్స్-2025 విడుదల చేసింది. ఇందులో సింగపూర్ తొలిస్థానంలో నిలిచింది. రెండో




స్థానంలో జపాన్, మూడో స్థానంలో ఫిన్లాండ్, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, సౌత్ కొరియా, స్పెయిన్ నిలిచాయి. ఆస్ట్రేలియా, డెన్మార్క్, ఐర్లాండ్, లక్సెంబర్గ్, నెదర్లాండ్, నార్వే, స్వీడన్ నాలుగోస్థానంలో నిలిచాయి. భారత్ పాస్‌పోర్టు 5 స్థానాలు దిగజారి 85వ స్థానంలో నిలిచింది.



ఒంగోలు నగరంలోని హొటల్ సరోవర్‌లో, సింగరాయకొండ మండలం ఊళ్ళపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1972-77 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. 76వ గణతంత్ర దినోత్సవ జెండా వందనంతో ప్రారంభమైన ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. పూర్వ విద్యార్థులు తమ సహపాఠి అయిన డాక్టర్ నూకసాని బాలాజీని ఘనంగా సత్కరించారు.



సికింద్రబాద్: ఇటీవల గుండె పోటుకు చికిత్స పొంది కోలుకున్న సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్‌ను ఆదివారం మోండా మార్కెట్‌లోని ఆయన నివాసంలో పలువురు ప్రముఖులు కలుసుకొని పరామర్శించారు. భాజపా సీనియర్ నేత, మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి, నేతలు మర్రి పురురవ రెడ్డి, నర్సింగ్ రావు, దయానంద్, ఈశ్వర్ తదితరులు పద్మారావు గౌడ్‌ను పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. భారతదేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా ఏర్పాటైన రోజు. భారత రాజ్యాంగం కేవలం పరిపాలనకు సంబంధించిన నియ మాలు, సూత్రాల సమాహారం కాదు. స్వేచ్ఛ, సమానత్వం, సోదర భావాలు మూలస్తంభాలుగా అన్ని విధాల ప్రజల అభివృద్ధిని కోరుకునే సమున్నత ఆశయం. ప్రాథమిక హక్కులు మన రాజ్యాంగానికి పునాది. ప్రతీఒక్కరు రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా నడుచుకోవాలని ఆకాంక్షిస్తున్నాను అని ఆదివారం మంత్రి లోకేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.





# నేడు విశాఖకు మంత్రి లోకేష్!

- సాక్షిపై పరువునష్టం కేసులో మూడోసారి క్రాస్ ఎగ్జామినేషన్ కు రాక
- విశాఖ 12వ అదనపు జిల్లా కోర్టుకు హాజరు కానున్న మంత్రి
- సాక్షిలో అసత్య కథనంపై లోకేష్ న్యాయపోరాటం



అమరావతి, మహానాడు: సాక్షి దినపత్రికపై వేసిన పరువు నష్టం కేసులో విశాఖ 12వ అదనపు జిల్లా న్యాయస్థానంలో జరగనున్న మూడోసారి క్రాస్ ఎగ్జామినేషన్‌కి మంత్రి నారా లోకేష్ ఈనెల 27న (సోమవారం) హాజరు కానున్నారు. ఈ కేసులో ఇప్పటికే రెండు క్రాస్ ఎగ్జామినేషన్స్ పూర్తికాగా, మూడోసారి లోకేష్ హాజరవుతున్నారు. సాక్షి తరపున మొత్తం అయిదుగురు లాయర్లు వాదిస్తుండగా, మొదటి న్యాయవాది ప్రస్తుతం క్రాస్ ఎగ్జామినేషన్ చేస్తున్నారు.

చినబాబు చిరుతిండి 25 లక్షలండి హెడ్డింగ్‌తో 2019 అక్టోబర్ 22న సాక్షిపత్రికలో అసత్యాలు, కల్పితాలతో ఓ స్టోరీ ప్రచురించారు. అవాస్తవాలతో ఉద్దేశపూర్వకంగా తనను డ్యామేజ్ చేయాలని ఈ స్టోరీ వేశారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తన న్యాయవాదుల ద్వారా రిజిస్టర్ నోటీసుని సాక్షికి పంపించారు. సాక్షి ఎటు వంటి వివరణ వేయకపోవడం, నోటీసులకు స్పందించక పోవడంతో నారా లోకేష్ పరువునష్టం దావా వేశారు. తన పరువుకు భంగం కలిగించేందుకు అసత్యాలతో కథనం వేశారని ఆ పిటిషన్ లో పేర్కొన్నారు. తాను విశాఖలో ఉన్నానని ప్రచురించిన తేదీల్లో అసలు విశాఖలోనే లేనని ఖండించారు.

ప్రభుత్వం ఆహ్వానం మీద వచ్చే అతిథులకు చేసిన అతిథి మర్యాదల కోసం చేసిన ఖర్చుని తనకు అంటగడుతూ తన ప్రతిష్ఠని మంటగలిపేందుకు ప్రయత్నించారని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. గతంలో మంత్రిగా తాను అనేక సార్లు విశాఖపట్నం వెళ్లినా ఎయిర్ పోర్ట్ లో ఎటువంటి ప్రోటోకాల్ సౌకర్యాలు స్వీకరించలేదని స్పష్టం చేశారు. ఈ కేసులో మంత్రి లోకేష్ తరపున గుంటూరు సీనియర్ న్యాయవాది దొద్దాల కోటేశ్వరరావు హాజరవుతున్నారు.

## రాజ్యాంగానికి గార్డియన్‌గా న్యాయవ్యవస్థ

- రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం అవరణలో 76 వ భారత గణతంత్ర్య దినోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ మువ్వన్నెల జాతీయ జెండాను



ఆవిష్కరించి పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం సభికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలుకు ఎటువంటి విఘాతం కలుగ కుండా న్యాయవ్యవస్థ ఒక గార్డియన్‌లా పనిచేస్తోందన్నారు. ఆ వ్యవస్థలో పనిచేసే న్యాయమూర్తులు, న్యాయవాదులు ఎంతో బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని, సార్వభౌమ సామ్యవాద లౌలిక ప్రజాస్వామ్య గణతంత్ర్య దేశంగా అభివృద్ద పథంలో దేశం మరింత ముందుకు వెళ్లేందుకు 76 వ భారత గణతంత్ర్య దినోత్సవం ప్రతీకగా నిలుస్తాయనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ మహెూన్నతమైన రాజ్యాంగ స్ఫూర్తిని పరిరక్షించడంలో న్యాయవాదులు కీలక పాత్ర పోషించాల్సి ఉందన్నారు. కేవలం వారు కోర్టు గదులకే పరిమితం కాకుండా గ్రౌండ్ రియాలటీలను అర్థం చేసుకుని దానికి తగ్గట్టుగా



వ్యవహరించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు.

రాష్ట్ర న్యాయవాదుల మండలి అధ్యక్షుడు ఎన్.ద్వారకా నాథ్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ప్రజా స్వామ్య వ్యవస్థ మనుగడ సాగించడంలో న్యాయవ్యవస్థ కీలక భూమి పోషిస్తోందని తెలిపారు.

హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు కె.చిదంబరం మాట్లాడుతూ భారత రాజ్యాంగానికి సంరక్షకులుగా న్యాయవాదులు పనిచేస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాల్సిన బాధ్యత న్యాయవాదులపై ఉంద న్నారు. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయమూర్తులు, డిప్యూటీ సొలిసిటర్ జనరల్ పి.పొన్నారావు,పబ్లిక్ ప్రాసిక్యూటర్ మెండా లక్ష్మీనారాయణ్, అదనపు అడ్వకేట్ జనరల్ ఇ.సాంబశివ ప్రతాప్, హైకోర్టు రిజిస్టర్ జనరల్(ఎఫ్‌ఎసి) శ్రీనివాస శివరాం, పలువులు రిజిస్ట్రార్లు, బార్ అసోసియేషన్, బార్ కౌన్సిల్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## డీటీసీ ఆఫీసులో ఘనంగా గణతంత్ర దినోత్సవం

విజయవాడ, మహానాడు: దేశ స్వాతంత్రం కోసం ఎంతో మంది తమ ప్రాణాల సైతం లెక్కచేయకుండా పోరాటాలు చేసి ప్రాణాలు అర్పించిన మహనీయులను నేటి తరానికి మనమందరం తెలియచెప్పాలని డీటీసీ ఎ.మోహన్ అన్నారు. స్థానిక బందరు రోడ్డు లోని డీటీసీ కార్యాల యంలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. డీటీసీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం అధికారులకు ఉద్యోగులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మోహన్ మాట్లా డుతూ దేశానికి స్వాతంత్రం వచ్చాక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధ్యక్షునిగా భారత రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసుకున్నామని, ఈ రాజ్యాంగం ద్వారా ప్రభుత్వ నిర్మాణం, పరిపాలన వ్యవస్థ నిర్దేశించబడ్డాయన్నారు. అప్పటినుండి స్వతంత్ర గణతంత్ర భారతదేశంగా ఆవిర్భవించిందని గుర్తు చేశారు. ఈ కార్య క్రమంలో ఇంచార్జ్ ఆర్టీఓలు ఆర్



ప్రవీణ్, కె.వెంకటేశ్వర రావు, వై.నాగేశ్వరరావు, జీవీఎస్ ఎన్ మూర్తి, కె.శివరామ గౌడ్, ఏపీ రవాణాశాఖ ఉద్యోగుల సంఘం జోనల్ అధ్యక్షుడు ఎం.రాజుబాబు, కార్యాలయ పరిపాలనాధి కారులు అబ్దుల్ సత్తార్, చంద్రకళ, పోర్ట్ కానిస్టేబుల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.భద్రాచలం, అధికారులు ఉద్యోగులు, ట్రాన్స్‌పోర్ట్ కానిస్టేబుల్స్, హోం గార్డ్స్ తది తరులు పాల్గొన్నారు.

## అందరికీ రాజ్యాంగ ప్రతిఫలాలు...
# అంబేద్కర్ ఆశయం

- మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

ప్రకాశం: రాజ్యాంగ ప్రతి ఫలాలు సమాజంలోని అట్టడుగు వారికీ అందాలన్నదే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి అన్నారు. ఆదివారం రిపబ్లిక్ డే సందర్భంగా ప్రకాశం జిల్లా తూర్పు నాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో మంత్రి జాతీయ జెండా ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రజలందరికీ గణ తంత్ర దినోత్సవ శుభాకాంక్షలు.. అంబేద్కర్ ఆశయాలకను గణంగా కూటమి పాలన సాగుతోంది. వైసీపీ అయిదేళ్ళు పాలనంతా రాజ్యాంగ ఉల్లంఘన, చట్ట ధిక్కరణతో అంబే ద్కర్‌ని అవమానించారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి, ప్రజల సర్వతోముఖాభివృద్ధికి తమ ప్రభుత్వం పాటుపడుతోందని మంత్రి శ్రీ బాల వీరాంజ నేయస్వామి తెలిపారు.





పర్చూరు ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు వైద్య పరీక్షలు చేస్తున్న మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి.

## విజయసాయి రెడ్డి చరిత్ర ఏంటో తెలుసా?

- అతని తండ్రి, పినతండ్రి కలిసి.. వాళ్ల చిన్నాయన్ని చంపారు!
- విజయసాయిరెడ్డిపై టీడీపీ నేత, ఎమ్మెల్యే సోమిరెడ్డి సంచలన వ్యాఖ్యలు

విజయవాడ, మహానాడు: విజయసాయిరెడ్డిపై మరోసారి టీడీపీ నేత, ఎమ్మెల్యే సోమిరెడ్డి సంచలన వ్యాఖ్యలుచేశారు. సొంత చిన్నాయనను చంపి జైలుకెళ్లిన చరిత్ర విజయసాయి రెడ్డి కుటుంబానిది.. రాజీనామా పేరుతో రాత్రి నుంచి విజయసాయిరెడ్డి వేస్తున్న ఎత్తులు, పైఎత్తులు, నక్కజిత్తులు చూస్తున్నామని సోమిరెడ్డి అన్నారు. ఇంకా, ఆయన ఏమన్నారంటే.. కాంగ్రెస్, వైసీపీలకు వ్యతిరేకంగా పోరాడే నాపై కక్షకట్టి కాకాణి గోవర్ధన్ రెడ్డితో కలిసి కుట్రలు చేసిన దుర్మార్గుడు విజయ సాయిరెడ్డి.



నా కుమారుడికి, మాకు సూట్ కేస్ కంపెనీలు, అక్రమ ఆస్తులున్నాయని, మనీ లాండరింగ్ చేశామని ఢిల్లీలో పలుకుబడి ఉపయోగించి ఈడీ, ఆర్వోసీ, ఐటీలకు ఫిర్యాదు చేశాడు. విజయసాయి రెడ్డి ఒత్తిడితో సాగిన విచారణలతో నా కుమారుడు సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రెండేళ్ల పాటు నలిగిపోయాడు. సమగ్ర విచారణ జరిపిన ఆయా సంస్థలు, అధికారులు మా ఆర్థిక పరిస్థితి చూసి సానుభూతి చూపించి కేసులు క్లోజ్ చేశారు. మాది అల్లీపురం అయితే కొంచెం దూరంలోనే విజయసాయిరెడ్డి ఊరు తాళ్లపూడి ఉంటుంది. తాతలు, తండ్రులు ఇచ్చిన ఆస్తులను రాజకీయాల కోసం అమ్ముకున్న కుటుంబం మాది. మా భూములను స్కూళ్లు, ఆస్పత్రులు, పేదల ఇళ్ల కోసం ఉచితంగా ఇచ్చాం..ఈ రోజు వాటి విలువ కోట్లాది రూపాయలు. విజయసాయి రెడ్డి చరిత్ర ఏంటో తెలుసా.... ఆయన తండ్రి, పినతండ్రి కలిసి.. వాళ్ల చిన్నాయన్ని హత్యచేసి జైలుపాలయ్యారు.

మా పెదనాయన ఆదినారాయణ రెడ్డి స్వాతంత్ర్య పోరాటంలో జైలుకెళితే, విజయసాయిరెడ్డి నాయన, చిన్నాయన మర్డర్ కేసులో ఊచలు లెక్కపెట్టి వచ్చారు. ఎన్టీఆర్ కుమార్తె పురంధేశ్వరి గురించి విజయసాయిరెడ్డి గతంలో చాలా దుర్మార్గమైన భాష ప్రయోగించారు.

ఆ దుర్మార్గంపై ప్రశ్నించిన నాకు రూ.5 కోట్లకు పరువు నష్టం దావా నోటీసు పంపాడు. ఏం చేసుకుంటావో చేసుకో..అని నోటీసును చెత్త బుట్టలో పడేశాను. మెతకవారితో ముందుకు సాగే చాలా మంచివారైన ఉత్తరాంధ్ర ప్రజలపైనా పెత్తనం చేసి ఆ ప్రాంతాన్ని సర్వనాశనం చేశాడు. తాళ్లపూడికి చెందిన విజయసాయిరెడ్డికి ఉత్తరాంధ్రతో ఏం సంబంధం...? నెల్లూరుకే చెందిన ఆయన వియ్యంకుండి పెత్తనం ఉత్తరాంధ్రలో ఏంటి? ఇద్దరూ కలిసి ఉత్తరాంధ్ర ప్రాంతంలో వేల కోట్లు దోచుకున్నారు. క్రూరమృగం కూడా ప్రవర్తించని విధంగా విజయసాయిరెడ్డి వ్యవహరించారు.

ఏ కారణం లేకుండా చంద్రబాబు నాయుడిని జైలుకు పంపించారు. 2029 ఎన్నికల నాటికి చంద్రబాబు నాయుడు ప్రాణాలతో ఉండకూడదని కోరుకున్న దుర్మార్గమైన వ్యక్తి విజయసాయిరెడ్డి. ముసలి నక్కగా మారిన విజయసాయి రెడ్డి ఏ పార్టీలో అయినా చేరు..ఎవరి కాళ్లు అయినా పట్టుకోవచ్చు. విజయసాయి రెడ్డితో పాటు ఆయన వియ్యంకుడి కుటుంబం చేసిన పాపాలను ఎన్ని జన్మలెత్తినా దేవుడు క్షమించరు... ఫలితం అనుభవించి తీరాల్సిందే!



మంగళగిరి, గౌతమ్ బుద్ధ రోడ్ లోని ఊర్వశి థియేటర్ ఎదురుగా ఉన్న చిల్లపల్లి కల్యాణ మండపంలో ఆదివారం జరిగిన క్రియాశీలక సభ్యత్వం ప్రమాద బీమా చెక్కులు పంపిణీ కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. బాధిత కుటుంబాలకు మంత్రి చెక్కులు పంపిణీ చేశారు.

విజయవాడలోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవం జరిగింది. జాతీయ పతాకాన్ని ఆ పార్టీ రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్ ఆవిష్కరించారు. బిజెపి మీడియా రాష్ట్ర ఇంఛార్జి పాతూరి నాగభూషణం, బిజెపి అధికార ప్రతినిధి యామినీ శర్మ, మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బాజీ, జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరాం, బబ్బూరి శ్రీరాం, ఉప్పలపాటి శ్రీనివాస్ రాజు, కిలారు దిలీప్, మువ్వల వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ సోమవారం 27, జనవరి 2025 ‖




# అవసరమైతే పార్టీ కోసం చచ్చిపోతాం..!

- తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి మానుకొండ జాహ్నవి



**నరసరావుపేట, మహానాడు:** పల్నాడు జిల్లా నరసరావుపేట టీడీపీలో ద్వితీయ శ్రేణి నాయకులపై తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి మానుకొండ జాహ్నవి ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ మేరకు ఆమె సెల్ఫీ వీడియో విడుదల చేశారు. ద్వితీయ శ్రేణి నాయకులు కొంత మంది వ్యవహరిస్తున్న తీరుతో కార్యకర్తలు ఇబ్బంది పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అరవింద బాబు గెలుపు కోసం పనిచేసిన తాం ఇరవై ఏళ్ల తర్వాత విజయాన్ని ఆస్వాదిస్తుంటే ఓర్చుకోలేక పోతున్నారు... సొంత డబ్బు ఖర్చు చేసి, కేసులు పెట్టించుకుని ఎమ్మెల్యేగా అరవింద బాబును గెలిపించుకున్నాం..

అరవింద బాబు గెలవకపోతే పక్క పార్టీలోకి పోవాలని చూసిన వలస నాయకులు ఇప్పుడు దందాలు చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీని భ్రష్టుపట్టిస్తున్నారు. ఎమ్మెల్యే అరవింద బాబుకు చెడ్డపేరు తీసుకొస్తున్నారని, తనలాంటి కార్యకర్తలు పార్టీ కోసం బతుకుతున్నాం అవసరమైతే పార్టీ కోసం చచ్చిపోతామని ఆమె తన ఆవేదనను వెలిబుచ్చారు.





# రాజ్ భవన్‌లో ఘనంగా 'ఎట్ హెూం'

- న్యాయమూర్తులు, ప్రజాప్రతినిధులు హాజరు
- అతిథులకు గవర్నర్ అల్పాహార విందు

**విజయవాడ, మహానాడు:** ఇక్కడి గవర్నర్ నివాసమైన రాజ్ భవన్ లో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎట్ హెూం కార్యక్రమం ఆదివారం సాయంత్రం నిర్వహించారు. ఎట్ హెూం నిర్వహించడమనేది రిపబ్లిక్ డే రోజు ఆనవాయితీ గా వస్తుంది. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు నాయుడితో పాటు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు లోకేష్, పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు, సత్యకుమార్ యాదవ్, నారాయణ, నాదెండ్ల మనోహర్, పార్థసారథి, ఎస్.సవిత, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధీరజ్ సింగ్ ఠాకూర్, ఇతర న్యాయమూర్తులు, చీఫ్ సెక్రటరీ విజయానంద్, డీజీపీ ద్వారకా తిరుమల రావు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజు, ఎంఎల్ఏ లు యార్లగడ్డ వెంకటరావు, గద్దె రామ్మోహన్, శ్రీరామ్ తాతయ్య, మండలి బుద్ధ ప్రసాద్, వర్ల కుమార్ రాజా, వెనిగండ్ల రాము, ప్రజా ప్రతినిధులు, సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, సీపీఐ రామకృష్ణ, వివిధ పార్టీల ముఖ్య నేతలు,ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒకరినొకరు ఆత్మీయంగా పలుకరించుకుంటూ గవర్నర్ ఏర్పాటు చేసిన ఆతిథ్యాన్ని స్వీకరించారు. అతిథులు అల్పాహారం, హై టీని స్వీకరించి కుశల ప్రశ్నలతో గడిపారు.







ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గౌరవ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ రాజ్ భవన్‌లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ఎట్ హెూంకి హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి ప్రవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.















# ఏపీలో కొత్త ఫిల్మ్ పాలసీ!

- నకిలీ టూరిజం సంస్థలపై ఉక్కుపాదం
- మీడియాతో మంత్రి కందుల దుర్గేష్

**రాజమహేంద్రవరం, మహానాడు:** ఏపీలో కొత్త ఫిల్మ్ పాలసీని తీసుకొస్తున్నాం. సినిమా విడుదల సమయంలో తెలుగు సినిమా ఇండస్ట్రీ వారు టికెట్ రేట్లు పెంచమని అడుగుతుంటారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వం స్పందించి పెంచుతోంది. కొందరు పేదవాడికి వినోదం దూరం చేస్తున్నారని కోర్టుల్లో పిల్ వేస్తున్నారు. ఈ నేపథ్యంలో అన్నింటికి యూనిఫామ్ గా ఉండేలా హై బడ్జెట్, మీడియం బడ్జెట్, స్మాల్ బడ్జెట్ చిత్రాలకు ఎంత మేర టికెట్ లు పెంచాలి? అనే అంశంపై సినిమా రంగంలోని 24 క్రాఫ్ట్స్ కు చెందిన వారి సలహాలు, సూచనలు తీసుకొని పాలసీ తయారు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఈ మేరకు ఆయన ఇక్కడి పాత్రికేయులతో ఆదివారం మాట్లాడారు. గవర్నమెంట్ పాలసీని అనుసరించి టికెట్ రేట్లు ఉంటే ఏ సమస్య ఉండదు.

ఏపీలోని అందమైన ప్రాంతాలను షూటింగ్‌లకు వినియోగించడం సంతోషకరమైన అంశం. ఏపీలో షూటింగ్ లు చేసుకొని వెళ్లడం కాదు ఇక్కడ మౌలిక సదుపాయాలు కల్పిస్తే ప్రభుత్వం తరపున సహకరిస్తాం.. మీకు అనువైన ప్రదేశాల్లో స్టూడియో, రికార్డింగ్, రీరికార్డింగ్, డబ్బింగ్ థియేటర్ లు నిర్మించండి. సినిమా రంగానికి అనుకూలమైన ప్రదేశం వైజాగ్.. మీరు ముందుకొస్తే మేం సహకరిస్తాం.. స్థానికంగా ఉండే ప్రతిభకు అవకాశం ఇవ్వండని మంత్రి సినిమా పరిశ్రమను కోరారు. స్థానికంగా ఉండే టెక్నీషియన్లు, నృత్యం చేసే వాళ్లు, యాక్షన్ చేసే వాళు ,, యాక్టింగ్ చేసేవాళ్లను సినిమాల్లో వినియోగించుకోండి..విశాఖలో కానీ తిరుపతిలో కానీ ఫిల్మ్ ఇనిస్టిట్యూట్ ఏర్పాటు చేయాలి.. తద్వారా 24 విభాగాలకు సరిపడా సిబ్బంది తయారవుతారు..వారికి ఉపాధి, మీకు సపోర్ట్ దొరుకుతుంది..సమగ్ర ఫిల్మ్ పాలసీ తెచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం..

సెట్ వేసి సినిమాలు నిర్మించడం తగ్గుతోంది.. గోదావరి జిల్లాలోని ప్రకృతి అందాలను కవర్ చేస్తూ, అందాన్ని పాడుచేయకుండా ఉండేలా సినిమాలకు అనుకూలంగా వినియోగించుకునేలా చర్చిస్తాం. టూరిజం టికెట్ల విషయంలో నకిలీ వెబ్ సైట్ల దందాపై మంత్రి స్పందించారు. టూరిజం టికెట్ల విషయంలో నకిలీ వెబ్ సైట్ల దందా మీద కమిటీ వేసి విచారణ చేస్తున్నాం. బాధ్యులపై తప్పకుండా చట్టపరమైన చర్యలు ఉంటాయి. ఈ తరహా ఘటనలు ఇకపై పునరావృతం కాకుండా చూస్తాం..



## గోదావరి పుష్కరాల్లో అంతా బాధ్యతగా ఉండాలి

గోదావరి ఘాట్లు, నీరు కలుషితం విషయంలో ప్రభుత్వమే కాకుండా ప్రజలు కూడా బాధ్యతగా వ్యవహరించాలి.. గోదావరిని ఏ రకంగా వినియోగిస్తున్నామో మనమే ఆలోచించుకోవాలి. ప్లాస్టిక్ పదార్థాలు నదిలో పారవేయకుండా అవగాహన కల్పిస్తాం.. తద్వారా కలిగే అనర్థాలను వివరిస్తామని మంత్రి దుర్గేష్ తెలిపారు. గోదావరి కలుషితం కాకుండా ప్రజల భాగస్వామ్యం ఉండేలా అఖండ గోదావరి ప్రాజెక్టులో పీ4 విధానం అనుసరిస్తున్నాం. గోదావరి పుష్కరాల నాటికి గోదావరి పరివాహక ప్రాంతాన్ని అందంగా, పరిశుభ్రంగా తీర్చి దిద్దుతాం.. రాజమహేంద్రవరంతో పాటు కొవ్వూరు గోష్పద క్షేత్రం, నిడదవోలులోని ఘాట్లు, పశ్చిమగోదావరి జిల్లా తదితర అన్ని ప్రాంతాల్లో పరిశుభ్రత పాటించేలా చర్యలుంటాయి. పర్యాటక సౌందర్యానికి కృషి చేస్తాం. త్వరలో ఈవెంట్ మేనేజర్లతో మీటింగ్ ఏర్పాటు చేసి చర్చిస్తాం..

అద్భుతమైన ప్రకృతి సౌందర్యాలున్న ఏపీలో సరైన ప్రమోషన్లు చేసుకోవడంలో ఇన్నాళ్లు వెనకబడ్డాం. గత ప్రభుత్వం అసలు పట్టించుకోలేదు. భవిష్యత్ లో ఏ ఇజం ఉండదు టూరిజం మాత్రమే ఉంటుంది.. అత్యధిక ఉద్యోగాలిచ్చే రంగంగా టూరిజం ఉండబోతుంది. లక్ష రూపాయాలు ఇన్వెస్ట్ చేస్తే ఎనిమిది ఉద్యోగాలు వస్తాయి. టూరిజం డెవలప్ చేయడం ద్వారా ప్రాచుర్యంలో లేని అందమైన ప్రాంతాలను వెలికి తీయాల్సిన అవసరం ఉంది.. అందుకోసమే ఈ ఇన్వెస్టర్స్ సమ్మిట్..

## దావోస్ పర్యటనపై విమర్శలకు చెక్

మాజీ మంత్రి రోజా పదవీ కాలంలో పర్యాటక రంగంలో ఏ పనీ చేయలేదు. దావోస్ కు సీఎంతో పాటు పరిశ్రమల మంత్రి, ఐటీ మంత్రి తదితరులు వెళ్లారు..అలాగని మొత్తం కేబినెట్ ను వెంట తీసుకు వెళ్లలేరు కదా? ఈ నేపథ్యంలో పవన్ కల్యాణ్ ఎందుకు వెళ్లలేదంటే ఏం చెబుతాం? ఆ ప్రశ్న అడిగే హక్కు మాజీ మంత్రి రోజాకు లేదు. అనవసరంగా ఈ విషయంపై ఎందుకు రాద్ధాంతం చేస్తున్నారో అర్థం కావడం లేదు. మంత్రిగా రోజా, గత ప్రభుత్వం గడిచిన ఐదేళ్ల కాలంలో రాష్ట్రానికి ఏం చేశారో చెప్పాలి?

ఇతరత్రా అంశాలపై తప్ప ఏ రోజూ ఈ రోజా పర్యాటక శాఖకు సంబంధించిన మంత్రిగా ఏమైనా మాట్లాడారా? రుషికొండ ప్యాలెస్ కట్టకముందు అక్కడ టూరిజం శాఖ రిసార్ట్స్ ఉండేవి.. తద్వారా రాష్ట్రంలో అధికంగా ఆదాయం వచ్చేది..మీ సొంత అవసరాల కోసం అవి పడగొట్టి ప్యాలెస్ ల పేరుతో రాజప్రసాదాలు కట్టి పర్యాటక శాఖకు వచ్చే ఆదాయానికి గండి కొట్టారు.. పర్యాటక శాఖ మంత్రిగా ఏనాడూ ఆ విషయాన్ని వ్యతిరేకించకుండా తగుదునమ్మా అని దావోస్ కు వీళ్లెందుకు వెళ్లలేదని అడగడం భావ్యమా? ఇలాంటి చొప్పదండు మాటల వల్ల ఎవరికీ ఉపయోగం ఉండదన్న విషయం రోజా గ్రహించాలి.

## ఏఐపై మంత్రి దుర్గేష్ స్పందన

భవిష్యత్ లో కెమెరాలు, వీడియోల అవసరం ఉండదు అంతా ఏఐ చూసుకుంటుంది ఈ క్రమంలో తమ జాబ్ ల పరిస్థితి ఏంటని మీడియాకు సంబంధించిన ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. ఈ క్రమంలో మీడియా పాత్ర స్థాయి తగ్గదని తెలిపారు. సాంకేతిక విప్లవం అనివార్యం.. స్వాగతించాలి..దాన్ని మానవాభివృద్ధికి ఏ విధంగా ఉపయోగించాలన్న అంశంపై ఆలోచించాలి.

కేంద్ర ఎన్నికల సంఘం జనసేన పార్టీకి గుర్తింపు ఇవ్వడంతోపాటు గాజు గ్లాస్ కు జనసేన పార్టీ శాశ్వత ఎన్నికల చిహ్నంగా గుర్తింపు దక్కడం ఆనందంగా ఉంది. జనసేనాని పోరాట పటిమ, సంకల్ప దీక్ష, జనసైనికుల తోడ్పాటుతో దశాబ్ద కాలంగా పవన్ కల్యాణ్ పడుతున్న కష్టాలకు ఫలితం ఒక్కొక్కటిగా దక్కుతోంది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో 100 శాతం స్ట్రైక్ రేట్ తో విజయం నమోదు చేసిన పార్టీగా జనసేన రికార్డు సృష్టించడం, కూటమి విజయంలో కీలక పాత్ర పోషించడం, ఇటీవల మహారాష్ట్ర ఎన్నికల్లో ప్రచారంలో పాల్గొన్న నియోజకవర్గాల్లో అభ్యర్థులు గెలుపొందడం వంటి పరిణామాలు గుర్తుచేశారు.

## విజయసాయిరెడ్డి రాజీనామాపై....

వైఎస్సార్సీపీలో నంబర్ 2 స్థాయిలో ఉన్న విజయసాయిరెడ్డి, అయోధ్యరామిరెడ్డి లాంటి వ్యక్తులు బయటికి రావడం చూస్తుంటే వైసీపీ మునిగిపోయే పడవ అని భావించాలి. ఇప్పటికే ప్రజల విశ్వాసం కోల్పోయి 11 సీట్లకు పరిమితమైంది..రాబోయే రోజుల్లో నేతలు, కార్యకర్తల విశ్వాసం కూడా కోల్పోతుంది. పూర్తిగా ఖాళీ అయిపోతుంది.

రాజమహేంద్రవరంలో రాబోయే రోజుల్లో మంచి స్టేడియం తయారు చేసి పోతుల వీరభద్రరావు స్టేడియంగా నామకరణం చేస్తాం.. ఇప్పటికే రాజమండ్రి రూరల్ శాసన సభ్యుడు బుచ్చయ్య చౌదరితో మాట్లాడాం.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

08

డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 27, జనవరి 2025 ||









విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. గవర్నర్ అబ్దుల్ నజీర్‌కి స్వాగతం పలికిన అనంతరం సతీమణి భువనేశ్వరితో కలిసి పరేడ్‌ను తిలకించిన సీఎం చంద్రబాబు.












































జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ సోమవారం 27, జనవరి 2025 ‖





దేశ రక్షణ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న మన దేశ సైనికులు వారి కుటుంబాల సంక్షేమం ఇతివృత్తంగా చిరుగుపాటి క్రియేషన్స్ బ్యానర్ పై చిగురుపాటి సుబ్రహ్మణ్యం దర్శకత్వంలో నిర్మించిన దేశభక్తి పూరిత 'సలామ్ సైనికా' చిత్రం ట్రైలర్ ను ఆదివారం రాష్ట్ర అసెంబ్లీ భవనంలో రాష్ట్ర శాసన సభాపతి చింతకాయల అయ్యన్న పాత్రుడు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సలామ్ సైనికా చిత్రం దేశం లోపల వెలుపలా శత్రువులతో పోరాడి మరణించే మన సైనికుల విషయంలో ప్రతి భారతీయుడు ఎటువంటి బాధ్యతతో ఉండాలనే ఇతివృత్తంతో కూడినదని చెప్పారు.



## రాజాసాబ్‌లో నిధి పాత్ర

ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న 'రాజాసాబ్' సినిమాను ఏప్రిల్‌లో విడుదల చేయాలని భావించినా షూటింగ్ ఆలస్యం అవుతున్న కారణంగా వాయిదా పడే అవకాశాలు ఉన్నాయి. ఇదే ఏడాది జూన్ లేదా జులై నెలలో సినిమాను విడుదల చేయాలని మారుతి భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. ముఖ్యంగా సినిమాలోని ప్రభాస్ లుక్ విడుదలైన ప్రతిసారి అంచనాలు ఆకాశాన్ని తాకుతూనే ఉన్నాయి. మారుతి వంటి చిన్న దర్శకుడితో ప్రభాస్ సినిమా ఎలా ఒప్పుకున్నాడు అని విమర్శించిన వారే ఇప్పుడు సినిమా కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. పాన్ ఇండియా రేంజ్‌లో విడుదల కాబోతున్న రాజాసాబ్ సినిమాలో ముగ్గురు ముద్దుగుమ్మలు హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్దిలు హీరోయిన్స్‌గా ప్రభాస్‌కి జోడీగా కనిపించబోతున్నారు. అయితే ముగ్గురి పాత్రలు ఏంటీ, వారితో ప్రభాస్ సన్నివేశాలు ఎలా ఉంటాయి అంటూ అంత ఆసక్తికరంగా చర్చించుకుంటున్నారు. ఇప్పటికే మాళవిక మోహనన్ పాత్ర గ్లామర్‌గా ఉంటుందని, సినిమాలో ఆమె లీడ్ రోల్‌లో కనిపిస్తుందనే వార్తలు వచ్చాయి. ఇక తాజాగా నిధి అగర్వాల్ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆసక్తికర విషయాలను వెల్లడించింది. తన పాత్ర గురించి సస్పెన్స్‌ను క్రియేట్ చేసింది. నిధి అగర్వాల్ మాట్లాడుతూ... ఇప్పటి వరకు తాను చేసిన గ్లామర్ పాత్రలను ప్రేక్షకులు ఆధరించారు. తన నుంచి ప్రేక్షకులు ఎక్కువగా మళ్లీ మళ్లీ అలాంటి పాత్రలనే ఆశిస్తున్నారు. కానీ రాజాసాబ్‌లో మాత్రం అలాంటి పాత్ర చేయడం లేదు. పూర్తిగా విభిన్నంగా తాను కనిపించబోతున్నాను. ఇప్పటి వరకు గ్లామర్ రోల్స్‌లో కనిపించిన నిధి అగర్వాల్ ఈ సినిమాలో డీ గ్లామర్ రోల్‌లో కనిపించడంతో పాటు నటనకు ఆస్కారం ఉన్న పాత్రలో కనిపించబోతున్నట్లుగా తెలుస్తోంది. సినిమాలోని తన పాత్రను చూసి ప్రతి ఒక్కరూ సర్‌ప్రైజ్ అవుతారని, ఈ సినిమా తర్వాత ప్రేక్షకులు తన మీద ఉన్న అభిప్రాయంను మార్చుకుంటారనే నమ్మకంను ఆమె వ్యక్తం చేసింది.




## మాస్ మహారాజా రవితేజ 'మాస్ జాతర' గ్లింప్స్ విడుదల

మాస్ మహారాజా రవితేజ కథనాయకుడిగా నటిస్తున్న ప్రతిష్టాత్మక 75వ చిత్రం 'మాస్ జాతర'. భాను భోగవరపు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. ఇప్పుడు ఈ చిత్రం నుంచి గ్లింప్స్ విడుదలైంది.

జనవరి 26వ తేదీన రవితేజ పుట్టినరోజు సందర్భంగా, 'మాస్ జాతర' గ్లింప్స్ ను చిత్ర బృందం ఆవిష్కరించింది. ఈ గ్లింప్స్, అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న మునుపటి అసలు సిసలైన మాస్ మహారాజా రవితేజను గుర్తు చేసేలా ఉంది. తనదైన కామెడీ టైమింగ్, విలక్షణ డైలాగ్ డెలివరీ మరియు ఎనర్జీకి పెట్టింది పేరు రవితేజ. అందుకే ఆయన పోషించిన పాత్రలు ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోతుంటాయి. రవితేజ నుంచి అభిమానులు, ప్రేక్షకులు కోరుకునే విందు భోజనం లాంటి మాస్ ఎంటర్టైనర్ గా మాస్ జాతర రూపొందుతోందని గ్లింప్స్ ను చూస్తే అర్థమవుతోంది.

రవితేజ సినీ ప్రస్థానంలో "మనదే ఇదంతా" అనే డైలాగ్ ఎంతటి ప్రాముఖ్యత పొందినదో తెలిసిందే. గ్లింప్స్ కు ఈ డైలాగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇది అభిమానులను మళ్ళీ ఆ రోజులకు తీసుకొని వెళ్తుంది. అలాగే నేటి ప్రేక్షకులకు కొత్త అనుభూతిని కలిగిస్తుంది.

దర్శకుడు భాను బోగవరపు మాస్ ప్రేక్షకులు మెచ్చే విధంగా ఆకర్షణీయంగా 'మాస్ జాతర' గ్లింప్స్ ను మలిచారు. మాస్ మహారాజాగా రవితేజ మాస్ ప్రేక్షకులకు ఎందుకు అంతలా చేరువయ్యారో ఈ గ్లింప్స్ మరోసారి రుజువు చేస్తోంది. సంగీత సంచలనం భీమ్స్ సిసిరోలియో అందించిన నేపథ్య సంగీతం, రవితేజ ఎనర్జీకి ఏమాత్రం తగ్గకుండా ఉండటమే కాకుండా, గ్లింప్స్ కు ప్రధాన బలంగా ఉంది. 'మాస్ జాతర' చిత్రాన్ని మాసివ్ ఎంటర్టైనర్ గా మలచడానికి ప్రతిభావంతులైన సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు. ప్రముఖ ఛాయగ్రాహకుడు విధు అయ్యన్న కెమెరా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటర్ గా వ్యవహరిస్తున్నారు. నందు సవిరిగాన సంభాషణలు సమకూర్చారు.



ఈ చిత్రంలో యువ సంచలనం శ్రీలీల కథానాయికగా నటిస్తున్నారు. రవితేజ–శ్రీలీల జోడి గతంలో 'ధమాకా'తో బ్లాక్ బస్టర్ అందుకున్నారు. వీరి కలయికలో 'మాస్ జాతర' రూపంలో మరో బ్లాక్ బస్టర్ అందుకోవడం ఖాయమని చిత్ర బృందం నమ్మకంగా ఉంది.

తాజాగా విడుదలైన గ్లింప్స్ 'మాస్ జాతర' చిత్రంపై అంచనాలను రెట్టింపు చేసింది. త్వరలో ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడి కానున్నాయి.

## హీరో విజయ్ దేవరకొండ "వీడీ 14" సెట్ వర్క్ ప్రారంభం

హీరో విజయ్ దేవరకొండ, డైరెక్టర్ రాహుల్ సంకృత్యన్, ప్రెస్టీజియస్ బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ కాంబోలో రూపొందుతున్న క్రేజీ మూవీ "వీడీ 14". ఈ సినిమా బ్రిటీష్ కాలం నేపథ్యంతో



పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కనుంది. నవీన్ యెర్నేని, వై రవిశంకర్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. "వీడీ 14" సినిమా ప్రీ ప్రొడక్షన్ వర్క్ కంప్లీట్ చేసుకుంది. త్వరలోనే షూటింగ్ ప్రారంభించబోతున్నారు. ఈ రోజు రిపబ్లిక్ డే సందర్భంగా ఈ సినిమా సెట్ వర్క్ ప్రారంభించారు. ఈ సందర్భంగా


దర్శకుడు రాహుల్ సంకృత్యన్ సోషల్ మీడియా ద్వారా స్పందిస్తూ – ఈ రోజు గణతంత్ర దినోత్సవం సందర్భంగా "వీడీ 14" సెట్ వర్క్ ప్రారంభించాం. బ్రిటీష్ పాలన కాలం నేపథ్యంగా వచ్చిన చిత్రాల్లో ఇప్పటిదాకా ఎవరూ తెరకెక్కించని కథాంశంతో "వీడీ 14" ఒక పవర్ ఫుల్ మూవీగా ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుందనే నమ్మకం ఉంది. త్వరలోనే సినిమా షూటింగ్ ప్రారంభిస్తాం. అన్నారు.

19వ సెంచరీ నేపథ్యంతో 1854 నుంచి 1878 మధ్య కాలంలో జరిగిన యదార్థ చారిత్రక సంఘటనల ఆధారంగా భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా ఈ సినిమా రూపొందుతోంది. 'డియర్ కామ్రేడ్', 'ఖుషి' వంటి సక్సెస్ ఫుల్ సినిమాల తర్వాత మైత్రీ మూవీ మేకర్స్, విజయ్ కలిసి చేస్తున్న మూడో చిత్రమిది. 'టాక్సీవాలా' లాంటి సూపర్ హిట్ తర్వాత విజయ్ దేవరకొండ, రాహుల్ సంకృత్యన్ ఈ సినిమాతో మరోసారి కలిసి పనిచేస్తున్నారు. త్వరలో వీడీ 14 చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడించనున్నారు.


## కేవీఎన్ ప్రొడక్షన్ నిర్మిస్తున్న దళపతి విజయ్ సెన్సేషనల్ మూవీ టైటిల్ 'జన నాయగన్'

తమిళ స్టార్ హీరో దళపతి విజయ్ చేస్తున్న చివరి సినిమా మీద అంచనాలు భారీ స్థాయిలో నెలకొన్నాయి. దళపతి 69 అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ మూవీని ప్రారంభించారు. ఈ సినిమాను కేవీఎన్ ప్రొడక్షన్స్ భారీ ఎత్తున నిర్మిస్తోంది. హెచ్ వినోద్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. రిపబ్లిక్ డే సందర్భంగా ఈ సినిమాకు సంబంధించిన టైటిల్, ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేశారు.

జన నాయగన్ అనే టైటిల్‌తో దళపతి విజయ్ చివరి చిత్రం రాబోతోంది. ఈ టైటిల్ పోస్టర్‌లో దళపతి విజయ్ ఎంతో స్మార్ట్‌గా కనిపిస్తున్నారు. సాల్ట్ అండ్ పెప్పర్ లుక్‌లో అందరినీ ఆకట్టుకుంటున్నారు. ఈ పోస్టర్‌లోని సెల్ఫీకి, ఆ టైటిల్‌కి న్యాయం చేసినట్టుగా కనిపిస్తోంది. ఈ చిత్రంతోనే దళపతి విజయ్ సినీ జర్నీ ముగుస్తుంది. దీంతో ఓ శకం ముగిసినట్టు అవుతుంది. ఈ మూవీని విజయ్‌కి ఫేర్ వేల్‌గా ఉండబోతోంది. అభిమానులు ఈ సినిమాను గ్రాండ్‌గా సెలెబ్రేట్ చేసుకునేలా ఉంటుంది. ఇక ఈ మూవీ టైటిల్ అర్థం అందరికీ తెలిసిందే. జన నాయకుడు.. పీపుల్స్ లీడర్.. ప్రజా నాయకుడు అని అర్థం వస్తుంది. ఇన్నేళ్లలో విజయ్ చేసిన సేవా కార్యక్రమాలు, సినీ పరిశ్రమలో సాధించిన విజయాలకు చిహ్నంగా ఈ టైటిల్ ఉంది. ఈ చిత్రంతో అనిరుధ్ మరోసారి తన సంగీతంతో విజయ్ అభిమానుల్ని ఉర్రూతలూగించేందుకు సిద్దంగా ఉన్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద ఈ చిత్రాన్ని వెంకట్ కే నారాయణ నిర్మిస్తున్నారు. అదిరిపోయే లైనప్‌తో కేవీఎన్ ప్రొడక్షన్స్ ముున్ముందు మరిన్ని బ్లాక్ బస్టర్ హిట్ చిత్రాలను అందించనుంది.




## విష్ణు మంచు ముందడుగు



మోహన్ బాబు విశ్వవిద్యాలయం ప్రో–ఛాన్సలర్ శ్రీ విష్ణు మంచు గణతంత్ర దినోత్సవం సందర్భంగా సాయుధ బలగాల త్యాగాలను గౌరవించే లక్ష్యంతో ఒక ముఖ్యమైన కార్యక్రమాన్ని చేపట్టినట్టుగా ప్రకటించారు. త్రివిధ దళాలలో పని చేస్తున్న తెలుగు వారిని గౌరవించుకునేందుకు, వారి పిల్లలకు 50% స్కాలర్‌షిప్‌ను అందించబోతున్నట్టుగా విష్ణు మంచు ప్రకటించారు. ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు మాత్రమే పరిమితం కాకుండా భారతదేశంలోని అన్ని తెలుగు కుటుంబాలకు వర్తించనుంది. మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో అందించే అన్ని కోర్సులకు ఈ స్కాలర్‌షిప్‌లను అందించనున్నారు.

లిఈ మేరకు శ్రీ విష్ణు మంచు మాట్లాడుతూ..లి "మన దేశాన్ని రక్షించడానికి సైనికులు ఎన్నో త్యాగాలు చేస్తారు. వారి సేవలకు గౌరవ సూచికంగా, వారికి కృతజ్ఞతలు తెలియజేసే క్రమంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టాను. దేశానికి నిస్వార్థంగా సేవ చేసే వారి సంక్షేమానికి తోడ్పడాలని నిర్ణయించుకున్నాను. ఇతర విశ్వవిద్యాలయాలు, సంస్థలకు మా నిర్ణయం స్ఫూర్తినిస్తుందని ఆశిస్తున్నాన'ని అన్నారు.


సమాజానికి తిరిగి అందించాలనే లక్ష్యంతో విష్ణు మంచు ఈ మహత్కర కార్యానికి శ్రీకారం చుట్టారు. ఇదే కాకుండా దాదాపు రెండేళ్ల క్రితం తిరుపతిలో 120 మంది అనాథ పిల్లలను విష్ణు మంచు దత్తత తీసుకున్నారు. వారందరికీ మెరుగైన విద్య, వైద్యం అందేలా విష్ణు మంచు అన్ని ఏర్పాట్లను చేశారు. ఇక ఇప్పుడు రిపబ్లిక్ డే సందర్భంగా ఇలా సైనికుల పిల్లలకు యాభై శాతం స్కాలర్ షిప్‌ను ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభించి తన గొప్ప మనసును చాటుకున్నారు.

## సుధీర్ బాబు పురాణా కథ 'జటాధర'

సుధీర్ బాబు హీరోగా 'జటాధర' చిత్రాన్నిప్రేరణ అరోరాతో కలిసి నిర్మించేందుకు జీ స్టూడియోస్ ముందుకు వచ్చింది. రుస్తుం తరువాత మళ్లీ ప్రేరణ అరోరాతో కలిసి జీ స్టూడియోస్ ఈ ప్రాజెక్ట్‌ను నిర్మిస్తోంది. సూపన్ నేచురల్ థ్రిల్లర్‌గా రాబోతోన్న ఈ మూవీకి వెంకట్ కళ్యాణ్ దర్శకత్వం వహిస్తున్నారు. జటాధర చిత్రంలోకి జీ స్టూడియోస్ ఎంట్రీ ఇవ్వడంతో టీంలో కొత్త ఉత్తేజం వచ్చింది.

ఈ మేరకు జీ స్టూడియోస్ సీఈవో ఉమేష్ కేఆర్ బన్సాల్ మాట్లాడుతూ.. 'జీ స్టూడియోస్‌లో మేం ఇంకా ఎన్నో కథలను అందించాలని, అవి తరతరాలుగా ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉండాలని కోరుకుంటున్నాం. జటాధర థ్రిల్లింగ్ సూపర్ నేచురల్‌గా ఉండబోతోంది. జటాధర సినిమా కథ అనంత పద్మనాభ స్వామి ఆలయం చుట్టూ తిరుగుతుంది. అక్కడి సంపద, దాని చుట్టూ అల్లుకున్న వివాదాలు, నేపథ్యం, చరిత్ర ఇలా అనేక అంశాలను ఈ చిత్రంలో చూపించనున్నారు. అక్కడి నిధిని మాత్రమే కాకుండా ఆలయ చరిత్ర, పురాణా కథల్ని కూడా చూపించబోతోన్నారు. ఈ సినిమాలో సుధీర్ బాబు కారెక్టర్ చాలా భిన్నంగా ఉండబోతోంది. అందుకే ప్రస్తుతం సుధీర్ బాబు తన బాడీని పెంచే పనిలో పడ్డారు. ఇందుకోసం కఠినమైన శిక్షణ కూడా తీసుకుంటున్నారు.

ఉమేష్ కెఆర్ బన్సాల్, ప్రేరణ అరోరా, శివిన్ నారంగ్, రాజీవ్ అగర్వాల్, అరవింద్ అగర్వాల్, నిఖిల్ నందా, మోనేష్ మంఘ్నానితో పాటు జీ స్టూడియోస్ బ్రాండ్ వ్యాల్యూ పెంచేలా ఈ జటాధర ఉండబోతోంది. ఫిబ్రవరిలో జటాధర చిత్రీకరణ హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో జరగనుంది.



Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144